

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు
- ఉద్యోగ సంఘాల జేఏసీ రూ.120 కోట్లు

7,8

కదిలివచ్చిన దాతలు
మంత్రి లోకేష్‌కు విరాళాల అందజేత

10

# ఎలాంటి వదంతులూ నమ్మొద్దు



- నేటి నుంచి నిత్యావసరాల సరఫరా
- బుదర తొలగింపునకు సత్వర చర్యలు
- ఆపన్నుల సాయం మర్చిపోలేం..
- అధికారుల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- నేటి సాయంత్రానికి విద్యుత్ పునరుద్ధరణ
- జగన్‌కు.. వాగుకీ నదికీ తేడా తెలీదు..
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

2



## 10 రోజుల్లో పరిష్కరించాలి

- బీమా క్లెయిమ్స్‌పై సీఎం ఆదేశం
- రుణాల రీషెడ్యూలకూ దిశానిర్దేశం
- మానవతా దృక్పథం చూపించండి
- బ్యాంకర్లు, బీమా కంపెనీలకు సీఎం పిలుపు

2



## బాధితుల వద్దకు బాబు!

- నాలుగవ రోజూ అవిశ్రాంత పర్యటన
- ఇళ్ల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వ సాయంపై ఆరా తీసిన వైనం
- ఆహారం, నీళ్లు, పాలు, పండ్లు అందాయన్న బాధితులు
- నిత్యవసరాలూ అందిస్తానని సీఎం హామీ
- పరిస్థితులు చక్కదిద్దేవరకూ విజయవాడలోనే..
- బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

3

నేను యజ్ఞం చేస్తుంటే..

## రాక్షస వైసీపీ అడ్డుపడుతోంది!

- కష్టకాలం పట్టని వైసీపీకి ప్రజలే బుద్ధిచెప్పాలి
- రాజకీయ నేరస్తులకు సంఘ బహిష్కరణే శిక్ష
- ముమ్మరంగా సాగుతోన్న వరద సహాయక చర్యలు
- బుడమేరు గండ్లు పూడ్చే పని మొదలైంది..
- విజయవాడకు బుడమేరే సమస్యగా మారింది
- వైసీపీ కబ్జాలవల్లే ఇంతటి ఉపద్రవం..
- అమరావతి మునిగిందన్న అసత్య ప్రచారం దారుణం
- ప్రైవేట్ బోట్లకు ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తుంది
- బాధితుల నుంచి వసూలు చేస్తే జైలుకే..
- వరదపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం..
- ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు..
- సాయం చేస్తోన్న అందరికీ ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

4



## ఇంటింటికీ.. ఖాయంగా సాయం

- ఆహారం, నీళ్లు.. డోర్ టు డోర్ డెలివరీ
- 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు కూడా
- మొబైల్ మార్కెట్ల ద్వారా కూరగాయలు..
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం
- నష్టాలు వివరించి కేంద్రసాయం అడుగుదాం
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

3



## ఫలిస్తున్న మంత్రి లోకేష్ కృషి

- శరవేగంగా బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు
- నేటికల్లా పూర్తయ్యేలా యుద్ధప్రాతిపదికన చర్యలు
- డ్రోన్ లైవ్ ద్వారా పర్యవేక్షించిన లోకేష్
- క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

5

## డిప్యూటీ సీఎం పవన్ భారీ విరాళం

- రూ.6 కోట్లు ఇస్తానని ప్రకటన
- పంచాయతీ రాజ్ ఉద్యోగుల విరాళం రూ.14 కోట్లు

9 లో

వరద బాధితులకు సినీప్రముఖుల ఆపన్న హస్తం

## నేడు కేంద్రబృందం రాక

- జిందాల్ నేతృత్వంలో వరద ప్రాంతాల్లో పర్యటన
- కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన సీఎం చంద్రబాబు

3

## చంద్రబాబు పనితీరు అద్భుతం

- విపత్తును ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు
- అభినందించాల్సింది పోయి.. బురదజల్లుతారా
- వైసీపీ నాయకులు ఇళ్లలో కూర్చుని విమర్శలు మానుకోవాలి
- ముందు ప్రజల్లోకి వచ్చి సాయం చేయాలి
- సహాయక చర్యలకు విఘాతం కలుగుతుందనే వరద ప్రాంతాల్లో పర్యటించలేదు
- బుడమేరు ఆక్రమణలే బెజవాడకు శాపం
- మీడియాతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

6




వరద సహాయ చర్యల్లో ముమ్మరంగా టీడీపీ శ్రేణులు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

11

వైసీపీ నేతల ముందస్తు బెయిల్‌కు హైకోర్టు తిరస్కరణ

11

యుద్ధప్రతిపదికన పారిశుద్ధ్య పనులు

9

# ఎలాంటి వదంతులూ నమ్మొద్దు



- నేటినుంచి నిత్యావసరాల సరఫరా
- బురద తొలగింపునకు సత్వర చర్యలు
- ఆపన్నుల సాయం మర్చిపోలేనిది..
- అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- నేటి సాయంత్రానికి విద్యుత్ పునరుద్ధరణ
- జగన్‌కు.. వాగుకీ నదికీ తేడా తెలీదు..
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

విజయవాడ (చైతన్య రథం): వరద ప్రాంతాల్లో గురువారం నుంచి నిత్యావసరాల పంపిణీ చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఒక్కో ఇంటికి 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో పప్పు, కిలో చక్కెర, 2 కిలోల బంగాళాదుంపలు, 2 కిలోల ఉల్లిపాయలు ఇస్తామన్నారు. వరద ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకర్లు సరఫరా చేస్తామని, గురువారం సాయంత్రానికి విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

"ఇళ్లు, దుకాణాల వద్ద బురద తొలగించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నాం. గురువారంనుంచి చెత్త తొలగింపు వాహనాలు పనిచేస్తాయి. రెండు గండ్లు పూడ్చాం. మరొకటి పూడ్చాల్సి ఉంది. వరద నీరు తగ్గింది. మరింత తగ్గేందుకు అవకాశముంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై వదంతులు నమ్మొద్దని ప్రజలను కోరుతున్నాం. వరద బాధితులను ఆదుకునేందుకు వేలాదిమంది ఆర్థిక సాయం అందిస్తున్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు మానవత్వం చాటుకోవాల్సి ఉంటుంది. బురదలోనూ ఉన్నతాధికారులు బాగా పని చేస్తున్నారు. ఆహారం, తాగునీటి సరఫరాలో ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు అని చంద్రబాబు వెల్లడించారు.

**నదికి.. వాగుకి తేడా తెలియని వ్యక్తి జగన్**

"వరదల్లో స్వార్థ రాజకీయాలు చేద్దామనుకున్న జగన్‌ను ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలకు ఏంచేశావో చెప్పమంటూ నిలదీయడం ప్రజా చైతన్యమే. దుర్మార్గపు ఆలోచనలు చేసే వ్యక్తులను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలి. టమోటాకు పొటాటోకు.. నదికి వాగుకి తేడా తెలియని వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి నా పనితీరును విమర్శిస్తారా? విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డ చేతకాని వ్యక్తి జగన్. ముద్దులు పెట్టి.. లోపలికి వెళ్లి చేతులు కడుక్కునే అలవాటున్న వ్యక్తి జగన్. జగన్‌కు పనిలేదు కాబట్టే లండన్ వెళ్తున్నాడు" అని చంద్రబాబు విమర్శించారు.



# 10 రోజుల్లో పరిష్కరించాలి

వరదల కారణంగా ప్రజలు సర్వం కోల్పోయి జీవితం కొత్తగా మొదలుపెట్టే పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి సమయాల్లోనే మానవతా దృక్పథం చూపించాలి. ప్రజలకు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వమే కాదు, బ్యాంకులు, బీమా కంపెనీలు సైతం కీలకపాత్ర పోషించాలి. వరదల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి విపత్కర సమయంలో నిబంధనలు కొంత సరళతరం చేసి ప్రజలకు రుణాలివ్వండి. పది రోజుల్లో వాహన, ఇతర బీమా క్లెయిములు సెటిల్ చేయండి. ప్రభుత్వం, బ్యాంకులు, బీమా కంపెనీలు అందరం కలిసి ప్రజలకు ధైర్యాన్నివ్వాలన్న ఉద్దేశంతోనే మనం ఇక్కడ సమావేశమయ్యాం.

- బీమా క్లెయిమ్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- రుణాల రీషెడ్యూల్‌పైనా బ్యాంకులకు దిశానిర్దేశం
- బాధితులపట్ల మానవతా దృక్పథం చూపించాలని వినతి
- బ్యాంకర్లు, బీమా కంపెనీలతో ముఖ్యమంత్రి భేటీ

విజయవాడ (చైతన్యరథం): కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, బీమా కంపెనీల ప్రతినిధులతో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. వరదలతో ప్రజలు ఆస్తులు నష్టపోయిన పరిస్థితుల్లో 10 రోజుల్లో బీమా క్లెయిమ్స్ పరిష్కరించాలని సూచించారు. బుడమేరు వరద కారణంగా వేలాది ఇళ్లు నీటమునిగాయి. ప్రతి ఇంట్లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫ్రిజ్‌లు, టీవీలు, ఏసీలువంటి విలువైన వస్తువులు దెబ్బతిన్నాయి. కుటీర పరిశ్రమలు నడుపుకునే వారి సామగ్రి మొత్తం నీటి పాలైంది. ఎన్నడూ చూడని విపత్తును నేడు విజయవాడ ప్రజలు ఎదుర్కొంటున్నారు. గతంలో తుపాన్లు, వరదలు వచ్చినప్పటికీ నేటి పరిస్థితి వాటికి పూర్తి భిన్నంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో సర్వంకోల్పోయి జీవితం కొత్తగా మొదలుపెట్టే వారికి బ్యాంకర్లు, బీమా కంపెనీల భరోసా ముఖ్యమన్నారు. ఈఎంఐల చెల్లింపులో బ్యాంకర్లు ఒత్తిడి చేయరాదని సూచించారు. నిబంధనలు సరళతరం చేసి ప్రజలకు రుణాలివ్వాలని సూచించారు. 10 రోజుల్లో వాహన, ఇతర బీమాలను పరిష్కరించాలని సూచించారు. ఆన్‌లైన్ విధానం ద్వారా త్వరితగతిన అవసరమైన ప్రక్రియ పూర్తిచేయాలని కోరారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజల రుణాల కాలపరిమితిని రీ షెడ్యూల్ చేయాలని, యుద్ధప్రాతిపదికన రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం, బ్యాంకులు, బీమా కంపెనీలు అందరం కలిసి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.



**ఎక్కువ సాయానికి కేంద్రం, ఆర్‌బీఐతో సంప్రదింపులు**

బీమావున్న వారికి, లేనివారికి రెండు కేటగిరీలుగా చేసి ఎలా సహాయం చేయాలో ఆలోచిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద బాధితులకు వీలైనంత ఎక్కువగా సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు చేస్తోందని వివరించారు. ప్రభుత్వంతోపాటు బ్యాంకర్లు, బీమా కంపెనీలు కూడా మానవీయ కోణంలో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో బాధితులు క్లెయిమ్‌ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. వినియోగదారుల వద్ద ఉన్న డేటాతో పాటు మునిసిపల్, రవాణా శాఖలవద్ద ఉన్న డేటా సహాయంతో క్లెయిమ్‌లకు దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల వద్ద ఉన్న డేటా మొత్తాన్ని క్రోడీకరించి బాధితులను ఆదుకుందామని పిలుపునిచ్చారు. బాధితుల వివరాలను ప్రభుత్వం గుర్తించి బ్యాంకర్లకు ఇస్తుంది. బ్యాంకర్లు రుణాలు రీషెడ్యూల్ చేయాలని కోరుతున్నాం. ప్రభుత్వం, బ్యాంకులు, కంపెనీలు అందరం కలిసి వరద బాధితులకు ఆక్సిజన్ అందిద్దాం. రుణాల రీషెడ్యూల్, 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చేయాలన్న ప్రతిపాదనలపై చర్చించుకుని రావాలని సీఎం సూచించారు.

# ఇంటింటికీ.. సాయం

- ఆహారం, నీళ్లు.. డోర్ టు డోర్ డెలివరీ
- పాతిక కిలోల బియ్యం, నిత్యావసరాలు కూడా
- మొబైల్ మార్కెట్ల ద్వారా కూరగాయలు..
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం
- అంబులెన్స్‌లు అందుబాటులో ఉండాలి..
- నష్టాలు వివరించి కేంద్రసాయం అడుగుదాం
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ఉదయం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇపుడిపుడే తేరుకుంటున్న కృష్ణా ముంపు ప్రాంతాల పరిస్థితి, ప్రభుత్వం నిర్వహిస్తోన్న సహాయక చర్యలపై బుధవారం ఉదయం మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సాయం అందాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వరద నీరు చాలావరకూ తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో.. బాధిత ప్రజలకు సరఫరా చేస్తోన్న ఆహారం డోర్ టు డోర్ తీసుకెళ్లి ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఆహారం, నీరు, బిస్కెట్స్, పాలు, అరటిపండ్లు అన్నీ డోర్ టు డోర్‌గా అందించాలని, ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కేజీలు ఉల్లిపాయలు, 2 కేజీలు బంగాళదుంప, కేజీ చక్కెర ఇంటివద్దే అందించాలని ఆదేశించారు. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి బ్లాక్ మార్కెటింగ్ లేకుండా అతి తక్కువ ధరకు కూరగాయలు విక్రయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే, వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అన్ని అంబులెన్స్‌లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి, మృతదేహాలను కుటుంబాలకు అప్పగించాలని సూచించారు. ఎవరూ ముందుకు రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అదేశించారు. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నామని, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలని సూచించారు. జ్వరాలనుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలని, ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. విద్యుత్ పునరుద్ధరణ వేగవంతం చేయాలని, శానిటేషన్ పనులు యుద్ధప్రాతిపదికన సాగాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలను తీసుకొచ్చి.. ముంపునకు గురైన ఇళ్లలో బురదను శుభ్రం చేసే బాధ్యత త్వరితగతిన నిర్వర్తించాలంటూనే.. ఇంటిని క్లీన్ చేసేటప్పుడు ఇంటికి సంబంధించిన వారిని భాగస్వామ్యులను చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కృష్ణా వరద కారణంగా సంభవించిన నష్టాలను కేంద్రానికి వివరించి సాయం కోరదామని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### సమృద్ధిగా ఆహారం, నీళ్లు సరఫరా

బుధవారం ఉదయం 2.3 లక్షల అల్పాహార ప్యాకెట్లు వరద బాధితుల పంపిణీకి తరలించినట్టు చెప్పారు. 4.5 లక్షల మందికి మధ్యాహ్నం, సాయంత్రానికి భోజనం సిద్ధం చేస్తున్నామని సీఎంకు మంత్రులు, అధికారులు నివేదిక ఇచ్చారు. 2.5 లక్షల పాల ప్యాకెట్లు, 5 లక్షల వాటర్ బాటిళ్లతో పాటు 117 ట్యాంకర్లను ప్రభావిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, మరో 6 లక్షల నీళ్ల బాటిళ్లు సిద్ధంగా ఉంచామన్నారు. వాటర్ ప్యాకెట్లు 10 లక్షల తరలించామని, మరో 6 లక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం 50 ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉన్నాయని, వాటితో పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టినట్టు సీఎం చంద్రబాబుకు నివేదించారు.



# బాధితుల వద్దకు బాబు!



- నాల్గవ రోజూ అవిశ్రాంత పర్యటన
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు
- ఇళ్ల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వ సాయంపై ఆరా తీసిన వైనం
- ఆహారం, నీళ్లు, పాలు, పండ్లు అందాయన్న బాధితులు
- నిత్యవసరాలూ అందిస్తానని సీఎం హామీ
- పరిస్థితులు చక్కదిద్దేవరకూ విజయవాడలోనే..
- బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

విజయవాడ (చైతన్య రథం): వరద ప్రభావిత ప్రాంతాల్లో నాల్గవ రోజు బుధవారం కూడా సీఎం చంద్రబాబు విస్తృతంగా పర్యటించారు. బాధితుల ఇళ్లవద్దకు నేరుగా వెళ్లి వారిని పలకరించి ధైర్యం చెప్పారు. ఇప్పటికీ తీవ్రతవున్న కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉండటంతో జేసీబీపైనే తిరిగారు. కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్ నుండి బయలుదేరి సింగ్‌నగర్ ఫ్లైఓవర్, జక్కంపూడి వెళ్లేమార్గం గుండా పైపుల రోడ్డు, వాంబే కాలనీల్లో పర్యటించారు. ఇందిరమ్మ కాలనీ వాసులనుంచి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి అజిత్‌సింగ్ నగర్, జీఎం టవర్ వద్దకు చేరుకుని బాధితులతో మాట్లాడారు. పాలు, ఆహారం, నీళ్లు అందాయా? అని బాధితులను ఆరా తీశారు. ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతోపాటు పళ్లు అందాయని సీఎంకు వరద బాధితులు తెలిపారు. ఇళ్లలో బురద చేరి ఇబ్బందులు పడుతున్నామని సీఎంతో మహిళలు చెప్పగా... ఫైర్ ఇంజన్లతో ఇళ్లన్నీ క్లీన్ చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని భరోసా కల్పించేందుకే నాలుగు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నాని తెలిపారు. గురువారం నుంచి నిత్యావసర సరకులు కూడా అందిస్తామని, ప్రతి ఒక్కరినీ ఆదుకునే బాధ్యత తనదని భరోసానిచ్చారు. జీఎం టవర్ వద్ద పలువురు వస్త్ర, షోరూం నిర్వాహకులు కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. షాపుల్లో వస్త్రాలు, ఇతర సామాగ్రి అంతా పాడైపోయిందని, తాము అన్ని విధాలా నష్టపోయామని వాపోయారు. మిమ్మల్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఇప్పటికే 23 బీమా సంస్థలతోనూ చర్చిస్తున్నామని, ఏ విధంగా ఆదుకోవాలో చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. పరిస్థితులన్నీ చక్కదిద్ది అందరినీ యధాస్థితికి తీసుకొచ్చాకే విజయవాడ నుండి తాను కదులుతానని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.



నీకు ఎంత ఓపికయ్యా చంద్రన్నా, వరద బాధితుల పీకల్లోతు కష్టాల నుంచి ఒడ్డుకు చేర్చేందుకు ఈ ప్రొక్లెయినర్‌ను గత మూడు రోజుల్లో ఎన్నిసార్లు ఎక్కావు.. ఎన్నిసార్లు దిగావు? అలుపన్నదే తెలీదా నీకు!!

# నేడు కేంద్రబృందం రాక

## జిందాల్ నేతృత్వంలో వరద ప్రాంతాల్లో పర్యటన

## కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించిన సీఎం చంద్రబాబు

ఢిల్లీ, విజయవాడ (చైతన్య రథం): భారీ వర్షాలు, వరదలతో ఏపీలో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వరద పరిస్థితిని కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణ సాయం కోసం సిఫారసులు చేసేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ అదనపు కార్యదర్శి సారథ్యంలో బుధవారం నిపుణులతో కూడిన బృందాన్ని కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేయగా.. ఈ టీం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత తదితర అంశాలపై సిఫార్సులు చేస్తుందని పేర్కొన్నారు. మరోపక్క కేంద్రమంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల బృందం తెలుగు రాష్ట్రాల్లోని దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్టు తెలుస్తోంది.

నేడు కేంద్ర బృందం పర్యటన

రాష్ట్రంలో వరద ప్రభావిత జిల్లాల్లో 5న గురువారం కేంద్ర బృందం (ఇంటర్ మినిస్టీరియల్ టీం) పర్యటించనుంది. కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి (డియం అండ్ పియం) సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలో కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నేరుగా వరద నష్టాన్ని స్వయంగా పరిశీలించడంతోపాటు వరద బాధితులతో నేరుగా మాట్లాడనుంది. ఈ కేంద్ర బృందంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్డీడీఎంఏ) సలహాదారు కల్నల్ కెపి సింగ్, కేంద్ర జల సంఘం డైరెక్టర్ సిద్ధార్థ్ మిత్రా, కేంద్ర జల సంఘం హైదరాబాదు ఎస్ఇ యం.రమేశ్ కుమార్, ఎన్డీఎస్ఏ సదరన్ జోన్ చెన్నైకి చెందిన డైరెక్టర్ ఆర్ గిరిధర్, ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ వివియన్ ప్రసన్నలతో కూడిన బృందం గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది.

### స్వాగతిస్తున్నాం: సీఎం చంద్రబాబు

ఏపీలో వరద పరిస్థితిపై స్పందించిన ప్రధాని మోదీకి, కేంద్రమంత్రి అమిత్ షాకి సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. "ఆన్ ది స్పాట్ అసెస్మెంటుకు కేంద్ర బృందం పర్యటనను స్వాగతిస్తున్నాం. ఆ బృందానికి మా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. వారి సిఫారసుల కోసం ఎదురుచూస్తున్నాం. వరద బాధితులకు సకాలంలో సాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

భారీ వరదలతో విజయవాడ సహా పలు ప్రాంతాల ప్రజలకు అంతులేని కష్టం వాటిల్లింది. ఈ విపత్తునుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తోంది. ప్రజలకు పెద్దఎత్తున ఆహారం, నిత్యావసరాలను అందిస్తున్నారు. వరద బాధితుల సంఖ్య 6.44 లక్షలకు చేరగా.. వీరిలో 42,707మందిని 193 సహాయక శిబిరాలకు తరలించారు. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 63వేల కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు అధికారులు గుర్తించారు.

# నేను యజ్ఞం చేస్తుంటే..

# రాక్షస వైసీపీ అడ్డుపడుతోంది!




- కష్టకాలం పట్టని వైసీపీకి ప్రజలే బుద్ధిచెప్పాలి
- రాజకీయ నేరస్తులకు సంఘ బహిష్కరణే శిక్ష
- ముమ్మరంగా సాగుతోన్న వరద సహాయక చర్యలు
- ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా నేనుంటా..
- బుడమేరు గండ్లు పూడ్చే పని మొదలైంది..
- విజయవాడకు బుడమేరే సమస్యగా మారింది
- వైసీపీ కబ్జాలవల్లే ఇంతటి ఉపద్రవం..
- నీటి ప్రవాహ శాశ్వత పరిష్కారంపై దృష్టి పెడతా
- అమరావతి మునిగిందన్న అసత్య ప్రచారం దారుణం
- ప్రైవేట్ బోట్లకు ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తుంది
- బాధితుల నుంచి వసూలు చేస్తే జైలుకే..
- వరదపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం..
- ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు..
- సాయం చేస్తోన్న అందరికీ ధన్యవాదాలు

## మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

విజయవాడ (చైతన్య రథం): చరిత్ర ఎప్పుడూ చూడని విపత్తు ఎదురైందని.. ఆపదలోవున్న ముంపు బాధితులకు ఒకవైపు సహాయ సహకారాలు అందిస్తూనే మరోవైపు అడ్డంకులు సృష్టిస్తున్న రాక్షసులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. బుధవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు.

'నా జీవితంలో ఎప్పుడూ చూడని విపత్తు ఇది. ప్రజలకు జరిగిన నష్టం అపారం. ఏడు లక్షలమందికి సహాయమందించాల్సిన పరిస్థితిలో సీఎస్ దగ్గరినుంచి మొత్తం అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపి సేవలందిస్తున్నాం. బుధవారం ఉదయం 11.30కు 91శాతంమేర బాధితులకు ఆహారాన్ని అందించగలిగాం. ఎప్పటికప్పుడు రోజుకు రెండు మూడుసార్లు ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌ను తీసుకొని.. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని లోపాలను సరిచేసుకుంటూ స్పష్టమైన ప్రణాళికతో సేవలందిస్తున్నాం. ఎక్కడైతే ఆహారం అందలేదో ఆయా ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆహార నాణ్యతను పరీక్షించాకే బాధితులకు ఆహారాన్ని అందిస్తున్నాం' అని సీఎం స్పష్టం చేశారు.

### యుద్ధప్రాతిపదికన గండ్లు పూడ్చివేత పనులు

'వరద నియంత్రణ చర్యల్లో భాగంగా బుధవారం మంత్రులు నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు బుడమేరుకు గండ్లుపడిన ప్రాంతంలోనే ఉండి వాటిని పూడ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఒక గండిని పూడ్చారు. మిగిలిన రెండు గండ్లను పూడ్చే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైతే నీళ్లు లేవో ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాం. 182 ట్యాంకర్ల ద్వారా పెద్దఎత్తున మంచినీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నాం. మునిసిపల్ నీటి సరఫరానూ పునరుద్ధరించాం. ఈ నీటిని పూర్తిగా పరీక్షించాకే తాగునీటికి ఉపయోగించేలా ఆదేశాలిచ్చాం. 62 వైద్య శిబిరాల ద్వారా వైద్యసేవలతోపాటు అవసరమైన అన్ని మందులూ అక్కడే అందిస్తున్నాం. ఇప్పటికే 50 వరకు ఫైర్‌ఇంజిన్లు వచ్చాయి. వీటి సహాయంతో ఇళ్లలోని బురదను శుభ్రం చేసే పనులు ప్రారంభమయ్యాయి. మరో 50వరకు అదనంగా ఫైర్ ఇంజిన్లు వస్తాయి. 2,100మంది పారిశుద్ధ్య సిబ్బంది పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రొక్లెయిన్లు, టిప్పర్లు పెట్టి చెత్తాచెదరాన్ని తొలగించే పనులను పెద్దఎత్తున చేపడుతున్నాం. ఎక్కడా అపరిశుభ్రత అనే పరిస్థితి లేకుండా చేస్తున్నాం. ఎక్కడైనా మృతదేహాలుంటే వాటికి పోస్టుమార్టమ్ నిర్వహించి కుటుంబసభ్యులకు అందిస్తాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందిస్తాం. పశువుల కళేబరాలను సైంటిఫిక్‌గా డిస్పోజ్ చేస్తాం. దాదాపు 32మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారు. 179 సచివాలయాలకు 179మంది సీనియర్ అధికారులు లేదా ఐఏఎస్ అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టాం. మంగళవారం రాత్రి 9,09,191 ఆహార ప్యాకెట్లను అందించాం. బుధవారం ఉదయం 6 లక్షల ఆహార ప్యాకెట్లతోపాటు 8,50,000 కార్టన్ల నీటి బాటిళ్లను, 3 లక్షల లీటర్ల పాలను పంపిణీ చేశాం. 5 లక్షల బిస్కట్ ప్యాకెట్లను కూడా అందించాం. 5 లక్షలమందికి లంచ్ ఏర్పాట్లు చేశాం. బాధితులు సరైన విధంగా ఫీడ్‌బ్యాక్ అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నా. ఫీడ్‌బ్యాక్‌ను సరైన విధంగా విశ్లేషించి ఏమేం చేయాలో అన్నీ చేస్తాం. ఇబ్బందుల్లో ఉన్న గర్భిణీలకు ప్రత్యేక ఏర్పాట్లతో సేవలందించేందుకు ఆదేశాలిచ్చాం' అని సీఎం వివరించారు.

### వరదపై నిరంతర పర్యవేక్షణ

పైన ఎక్కడినుంచైనా ఇన్‌ఫ్లో వస్తుందా? అనే అంశంపై ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో పరిశీలన చేయిస్తున్నాం. డిపార్ట్‌మెంట్ సమాచారంతోపాటు అందుబాటులో ఉన్న వాస్సర్ ల్యాబ్స్, ఇతర సమాచారాన్ని విశ్లేషించి.. అప్రమత్తం చేసే విషయమై చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 7 మి.మీ. మేర వర్షపాతం క్యాచ్‌మెంట్ ఏరియాలో నమోదైంది. దీనివల్ల ఏడెనిమిది వేలు క్యూసెక్కులు వచ్చేందుకు వీలుంటుంది. ఇది కూడా మూడునాలుగు గంటలే ఉంటుంది. భవానీపురంలోకి వచ్చిన నీళ్లు కొంత ప్రాంతాన్ని ముంచేశాయి. ప్రధానంగా ఈరోజు ఇబ్బందులకు కారణం బుడమేరు. ఇది ఎన్నో ఏళ్లుగా విజయవాడకు సమస్యగా తయారైంది. బుడమేరుకు రెడ్డిగూడెం నుంచి కోతులవాగు, పులివాగు, లోయబాగు, గడ్డమడుగ లోయ ఇలా వివిధ వాగుల నుంచి నీరు వస్తోంది. అయితే 20 ఏళ్లుగా విజయవాడ పట్టణం విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలోనే పెద్దఎత్తున ఆక్రమణలు పెరిగాయి. దీనివల్ల బుడమేరు నుంచి కొల్లేరుకు వెళ్లాల్సిన నీరు సరిగా వెళ్లకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. బుడమేరు 11 వేల క్యూసెక్కులను తట్టుకునేలా డిజైన్ చేశారు. అయితే ఇప్పుడు 70 వేల క్యూసెక్కుల నీరు రావడంతో వరద పోటెత్తింది. 1970లో దీన్ని మరమ్మతు చేసి విస్తరించాలని ప్రయత్నం చేశారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2007లో బుడమేరు ప్రవాహాన్ని పోలవరం కుడికాలువకు మళ్లించాలనే ప్రతిపాదన చేశారు. అయితే వీటీపీఎస్‌లో సమస్యలు వచ్చాయని అది కూడా ప్రారంభించి మధ్యలో వదిలిపెట్టారు. వెలగలేరులో పెట్టిన రెగ్యులేటర్ ఉన్నా అది చాలా చిన్నది. కొద్దిమొత్తంలో మాత్రమే వరద నియంత్రణకు ఉపయోగపడుతుంది. 2005లో పెద్ద వరద వచ్చింది. అప్పుడు మేమంతా ఆందోళన చేశాం. ఇక్కడున్నవారు కూడా పెద్దఎత్తున ఆందోళన చేశారు. వరద నియంత్రణ పనులు చేస్తామని రాజశేఖరరెడ్డి చెప్పినా అదికూడా వదిలేసిన పరిస్థితి. నేను అధికారంలోకి వచ్చాక రూ.500 కోట్లు మంజూరు చేశా. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. బుడమేరుకు ఉన్న గండ్లను కనీసం పూడ్చివుంటే, ఆక్రమణలు లేకుండావుంటే కొంతవరకు సమస్య పరిష్కారమయ్యేది. ఎప్పుడైతే 2019 నుంచి ఆక్రమణలు బాగా పెరిగాయో.. కాల్వేలేకుండా చేసే పరిస్థితి చేశారు. ఒకపక్క కృష్ణా నుంచి వచ్చిన నీళ్లు, మరోవైపు బుడమేరు నుంచి వచ్చిన నీళ్లతో ఎప్పుడూ లేని విధంగా బీభత్సంగా వరద వచ్చింది. 2019 నుంచి 2024 వరకు మీరు అధికారంలో ఉన్నారా? లేదా? అధికారంలో ఉంటే బుడమేరుకు గండ్లు పడితే ఎక్కడ నిద్రపోయారు. ఎక్కడ గాడిదలు కాస్తున్నారు? అలాంటి తప్పుడు పనులు చేసి ఎదుటివారిపై బురదజల్లడం నీచాతినీచం' అని వైసీపీపై చంద్రబాబు దుమ్మెత్తిపోశారు.

చాలామంది అనుకుంటున్నట్లు ఒక్క కృష్ణా నది వల్లే వరదలు రాలేదు. కృష్ణా నది కంటే బుడమేరు వల్లే నష్టం ఎక్కువ జరిగింది. ఎక్కడికక్కడ కబ్జారాయుళ్లు వచ్చి కబ్జాచేయడం వల్లే పరిస్థితులు దాపురించాయి. అవన్నీ సర్వేచేయమంటున్నాం. పోలవరం కుడి ప్రధాన కాలువ మట్టిని కూడా దోచేశారు. ఇది చాలా దుర్మార్గం. కాలువకు సపోర్టునిచ్చే గట్ల మట్టిని కూడా దోచుకున్నారు. దీనిమీద కూడా దృష్టిసారించి ప్రజాద్రోహులను కఠినంగా శిక్షిస్తే తప్ప ఇలాంటి సమస్యలు పరిష్కారం కావు. ఒకవ్యక్తి దుర్మార్గానికి నగరం గజగజలాడింది. అమాయకులంతా బాధపడే పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరముంది. మేధావుల ఆలోచనలను కూడా తీసుకొని శాశ్వత పరిష్కార మార్గంతో బుడమేరుకు వచ్చే నీళ్లని కొల్లేరుకు పంపించడం, లేదంటే కృష్ణానదికి పంపించడం ఇలాంటి ముంపు పునరావృతం కాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దానిపైనా పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

చాలామంది అనుకుంటున్నట్లు ఒక్క కృష్ణా నది వల్లే వరదలు రాలేదు. కృష్ణా నది కంటే బుడమేరు వల్లే నష్టం ఎక్కువ జరిగింది. ఎక్కడికక్కడ కబ్జారాయుళ్లు వచ్చి కబ్జాచేయడం వల్లే పరిస్థితులు దాపురించాయి. అవన్నీ సర్వేచేయమంటున్నాం. పోలవరం కుడి ప్రధాన కాలువ మట్టిని కూడా దోచేశారు. ఇది చాలా దుర్మార్గం. కాలువకు సపోర్టునిచ్చే గట్ల మట్టిని కూడా దోచుకున్నారు. దీనిమీద కూడా దృష్టిసారించి ప్రజాద్రోహులను కఠినంగా శిక్షిస్తే తప్ప ఇలాంటి సమస్యలు పరిష్కారం కావు. ఒకవ్యక్తి దుర్మార్గానికి నగరం గజగజలాడింది. అమాయకులంతా బాధపడే పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరముంది.

### ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు

ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. జాయింట్ యాక్షన్ కమిటీ, టీచర్లు, పెన్షనర్లు, ఏపీ జ్యాక్ తదితర ఆర్గనైజేషన్లు, అనుబంధ ఉద్యోగ సంఘాలు వరద సహాయానికి ముందుకొచ్చాయి. బేసిక్ ఒకరోజు వేతనాన్ని వరద బాధితుల సహాయార్థం ప్రకటించాయి. అదేవిధంగా సెక్రటేరియట్ అసోసియేషన్ కూడా బేసిక్ ఒకరోజు వేతనాన్ని ఇస్తామన్నారు. వీరందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అందరం కలిసి సమష్టిగా విపత్తును ఎదుర్కోవాల్సిన అవసరముంది. ఒకరిద్దరు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు తప్ప ప్రజలందరూ స్వచ్ఛందంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. 45 డ్రోన్లు వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందిస్తున్నాయి. సాయంత్రానికి చాలావరకు వరద తగ్గే అవకాశముంది. రేపటికి చాలావరకు కంట్రోల్‌లోకి వస్తుంది. ఒకట్రెండు రోజుల్లోనే సాధారణ పరిస్థితులను తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నాం. ప్రజలు వ్యాధుల బారిన ప్రబలకుండా ఏమైతే చేయాలో అన్ని చర్యలు తీసుకుంటున్నాం. బాధితులందరికీ న్యాయం చేసేలా ముందుకెళ్తాం. నిత్యావసర సరుకులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నా'మని చంద్రబాబు వివరించారు.

### ఎదురుదాడి చేయడం దుర్మార్గం

చేయాల్సింది చేసి ఎదుటివారిపై బురదజల్లే కార్యక్రమం చేయడం దుర్మార్గం. అహంభావం.. ధిక్కార ధోరణికి పరాకాష్ట. ఒక వ్యక్తి అసమర్థత వల్ల లక్షలాది ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి దాపురించింది. తప్పుచేసిన వారు గమ్మున ఉండకుండా తిరిగి ఎదురుదాడి చేసే కొత్తవిద్య నేర్చుకున్నారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటివారిని అమరావతిలో ముంచాలి. అమరావతిని శ్మశానం అంటున్నవారిని అక్కడే పూడ్చాలి. అలా మాట్లాడుతున్న వారికి బుద్ధిజ్ఞానం ఉండాలి. ప్రజలు వింటున్నారని ఎదురుదాడి చేస్తారా? ఎదురుదాడి చేస్తే ప్రజలే బుద్ధి చెప్పి సంఘ బహిష్కరణ చేయాలి. మళ్లీ వర్షం వస్తుందని, బుడమేరుకు వరద వస్తుందేమోనని కంగారుపడుతున్నాం. ఇలాంటి పరిస్థితిలో దుర్మార్గంగా మాట్లాడతారా? సమాజహితంపై బాధ్యత లేదా?' అని వైసీపీని నిలదీశారు.

'ఎక్కడో ఉండే సినిమా యాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు మామూలు వ్యక్తులు వచ్చి మావంతు సాయం చేస్తామంటున్నారు. ఎంప్లాయిస్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమవంతు సహాయం చేశారు. బురదలో తిరగని అధికారులను కూడా ఫీల్డ్‌లో పెట్టి పనిచేయిస్తున్నాం. తప్పుడు మాటలు మాట్లాడిన వారు క్షమాపణ చెప్పాల్సిందే. ఈరోజు ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పరిస్థితిని చూసేందుకు రమ్మన్నాను. ఇలా అన్ని విధాలా మేము చేయాల్సిందంతా చేస్తుంటే రాక్షస మూక అసత్య ప్రచారం చేస్తోంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

### డబ్బులడిగితే కేసులుపెట్టి, జైల్లో పెడతాం

ప్రజలకు అందుబాటులో ఉన్న బోట్లువారు ఎవరైనా బాధితులను డబ్బులకు డిమాండ్ చేస్తే అలాంటివారిపై కేసులుపెట్టి జైల్లో పెడతాం. ప్రజలు కూడా ఎవరికీ ఎట్టిపరిస్థితుల్లో డబ్బులు చెల్లించొద్దు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా తీసుకొని నిత్యావసరాల రేట్లు పెంచితే చట్టప్రకారం చర్యలు తీసుకోమని ఆదేశించాం. ఇప్పటికే విజిలెన్స్ నిఘా కొనసాగుతోంది. కూరగాయల రేట్ల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక అవుట్‌లెట్ల ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి అందుబాటులో ఉంచుతా'మని సీఎం చంద్రబాబు వివరించారు.

# ఫలిస్తున్న మంత్రి లోకేష్ కృషి



- శరవేగంగా బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు
- నేటికల్లా పూర్తయ్యేలా యుద్ధప్రాతిపదికన చర్యలు
- డ్రోన్ లైవ్ ద్వారా పర్యవేక్షించిన లోకేష్
- క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

అమరావతి(చైతన్యరథం): విజయవాడను ముంచెత్తిన బుడమేరు గండ్ల పూడ్చివేతలో మంత్రి లోకేష్ కృషి ఫలిస్తోంది. లోకేష్ పర్యవేక్షణలో గండ్ల పూడ్చివేత పనులు శరవేగంగా సాగుతున్నాయి. గంటగంటకు డ్రోన్ లైవ్ ద్వారా పరిస్థితిని మంత్రి లోకేష్ సమీక్షిస్తున్నారు. అటు క్షేత్రస్థాయిలో ఫ్లడ్ లైట్ల వెలుగులో పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పర్యవేక్షిస్తున్నారు. గురువారం కల్లా ప్రధానమైన 3 గండ్లు పూడ్చివేత పూర్తిచేస్తామని సీఎం చంద్రబాబు సమీక్షలో అధికారులు తెలిపారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో సింగ్‌నగర్, ఇతర ప్రాంతాల మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతో గండ్లను పూడ్చే పనులు ప్రారంభించారు. బుడమేరు గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి లోకేష్ హుటాహుటీన బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతానికి వెళ్లారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులతో కలసి మంత్రి లోకేష్ గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు. కుడి,ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్ల తీవ్రత, ఎప్పటి లోగా గండ్లు పూడ్చగలం అని పూర్తి వివరాలను అధికారులను అడిగి మంత్రులు లోకేష్, నిమ్మల తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో కనీస మరమ్మత్తుల పనులు కూడా చెయ్యకపోవడమే గండ్లు పడటానికి ప్రధాన కారణమని మంత్రులకు అధికారులు వివరించారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. మొదటి గండిని మధ్యాహ్నానికి అధికారులు పూడ్చివేయించారు. మిగిలిన రెండు గండ్ల పూడ్చివేత పనులు కూడా ఒకేసారి చేపట్టాలని మంత్రి లోకేష్ చెప్పారు. వేగవంతంగా చేపట్టేలా అధికారులతో మంత్రులు చర్చించారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రిని యుద్ధప్రాతిపదికన తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను సమన్వయం చేయాల్సి ఉన్నందున, తాను గండ్ల పూడ్చివేత పనులను కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తానని చెప్పి లోకేష్ తిరిగి వచ్చారు. డ్రోన్ ద్వారా జరుగుతున్న పనులను గంట గంటకు తాను నేరుగా సమీక్ష చేస్తానని, ప్రతి గంటకి ఎంత పని జరిగిందో తనకు నివేదించాలని అధికారులను లోకేష్ కోరారు. గండ్లు పూడ్చి పెట్టే పనులు పూర్తి అయ్యే వరకూ క్షేత్ర స్థాయిలో ఉండి పనులు పర్యవేక్షించే బాధ్యతను మంత్రి నిమ్మల తీసుకున్నారు.

బుడమేరు గండి పూడ్చే పనులను డ్రోన్ లైవ్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి నారా లోకేష్ పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. గండ్ల పూడ్చివేత పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పర్యవేక్షించారు. చంద్రబాబుకు డ్రోన్ లైవ్ వీడియో చూపిస్తూ పనులు జరుగుతున్న తీరు, వేగవంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించిన వివరించారు. ప్రధానంగా 2,3 వంతెనల వద్ద పడిన గండ్లపై దృష్టి పెట్టామని లోకేష్ తెలిపారు. ఈ రెండుచోట్ల నుంచే వరద నీరు అజిత్‌సింగ్ నగర్‌లోకి ప్రవేశిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం బుడమేరులో 5వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వెల్లడి. ఇది రాత్రికి 8వేల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందన్నారు. సాధ్యమైనంత త్వరగా గండ్లను పూడ్చడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. రాత్రివేళలో ఫ్లడ్ లైట్ల వెలుగులోనైనా గండ్ల పూడ్చివేత పనులు కొనసాగించి పూర్తి చేయాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

**ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయ చర్యలు**

ఇలాఉంటే విజయవాడ నగరంలో వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి లోకేష్ పర్యవేక్షణలో సహాయ చర్యలు ముమ్మరంగా కొనసాగాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండే మంత్రి లోకేష్ ఎప్పటికప్పుడు సహాయ చర్యలను పర్యవేక్షిస్తుంచారు. 1800 మంది టీడీపీ కార్యకర్తలు బుధవారం ఉదయమే వరద బాధితులకు ఇళ్లకు వెళ్లి టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎంఎల్ఏ ల ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు కొనసాగాయి. వరద తగ్గుముఖం పట్టడంతో మంపు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించారు.

కాగా ప్రకాశం బ్యారేజి వద్ద వరద బాగా తగ్గింది. బుధవారం రాత్రి 8 గంటల సమయానికి వరద ప్రవాహం 3,23,552 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడు పర్యవేక్షణలో దెబ్బతిన్న గేట్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నారు.

మరోవైపు గోదావరిలో వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజి వద్ద వరద ప్రవాహం 6,74,935 క్యూసెక్కులుగా ఉంది. భద్రాచలం నుంచి గోదావరిలోకి 9,71,134 క్యూసెక్కుల వరద వస్తోంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.











# చంద్రబాబు పనితీరు అద్భుతం

- ◆విపత్తును ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు
- ◆అభినందించాల్సింది పోయి.. బురదజల్లుతారా
- ◆ వైసీపీ నాయకులు ఇళ్లలో కూర్చుని విమర్శలు మానుకోవాలి
- ◆ముందు ప్రజల్లోకి వచ్చి సాయం చేయాలి
- ◆ సహాయక చర్యలకు విఘాతం కలుగుతుందనే వరద ప్రాంతాల్లో పర్యటించలేదు
- ◆బుడమేరు ఆక్రమణలే బెజవాడకు శాపం
- ◆నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలను గుర్తిస్తాం
- ◆మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): అనుకోని ప్రకృతి విపత్తు వరదల రూపంలో ఆరు జిల్లాల్లో, ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాపై విరుచుకుపడిన వేళ కూటమి ప్రభుత్వం బలంగా పని చేసింది.. వరద బాధితులకు భరోసా ఇచ్చేలా యంత్రాంగం కదిలింది.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ, ఎన్నో సవాళ్లు పాలనలో కనిపిస్తున్నా సమర్థంగా యంత్రాంగాన్ని నడపడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబు అనుభవం, పాలనలోని మెలకువలు ఈ విపత్తును ఎదుర్కోవడంలో బాగా పని చేశాయన్నారు. బుడమేరు డ్రెయిన్ విపత్తే విజయవాడకు ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. నదీ పరివాహక ప్రాంతాల్లో, వాగులు, వంకల సహజసిద్ధ గమనానికి విరుద్ధంగా మానవ నివాసాలు వెలుస్తుండడం వల్లే పరిస్థితి తీవ్రంగా మారుతోందని చెప్పారు. బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రంలోని పంచాయతీరాజ్ అధికారులు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల అధికారులు, సిబ్బందితో డిప్యూటీ సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వేళ పంచాయతీరాజ్ సిబ్బంది పనితీరు, క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాన్ని టెలీకాన్ఫరెన్స్‌లో వివరించారు. వరదల వేళ అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా విభాగం సిబ్బందికి పవన్ కళ్యాణ్ సూచించారు.

అనంతరం విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బుడమేరును ఆక్రమించి దాని సహజ స్వరూపాన్ని పూర్తిగా నాశనం చేసిన నిర్మాణాల వల్లనే విజయవాడకు వరద విపత్తు వచ్చిందన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, డ్రెయిన్లు, వాగులు, వంకలు, చెరువుల్ని ఆక్రమించి ఇష్టానుసారం లే అవుట్లు వేయడం, ఇళ్ల నిర్మాణం చేయడం వల్ల చిన్నపాటి వర్షాలకు కూడా పెద్ద నష్టం తప్పడం లేదు. ఇది ఏ ఒక్కరి తప్పో, ఏ ప్రభుత్వం తప్పో అని నేను చెప్పను. గత కొంత కాలంగా ఈ ఆక్రమణలు సాగుతూనే ఉన్నాయి. గత ప్రభుత్వంలో కనీసం దీనిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.

### విమర్శలకు ఇది సమయం కాదు.. కలిసి పని చేద్దాం..

74 ఏళ్ల వయసులో మూడు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులను ఆదుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటే ఆయన శ్రమను గుర్తించకుండా వైసీపీ నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేయడం సరికాదు. సీఎం చంద్రబాబు వరద నీటిలో దిగి, పొక్లెనర్లు ఎక్కి, బోట్లలో బాధితుల వద్దకు వెళ్తున్నారు. వరదల్లో చిక్కుకున్న వారి కోసం అందరూ నిద్రాహారాలు మాని కష్టపడుతున్నారు. ఇది విమర్శలు చేసే సమయం కాదు. ప్రజలకు వచ్చిన సమస్య ఏదైనా రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. వైసీపీ నాయకులు కూడా అనవసరమైన విమర్శలు మానుకుని సహాయక చర్యల్లో పాల్గొనే విషయంలో ముందుకు రావాలి. అంతా కలిసి ప్రజలకు సహాయపడదాం. అంతే తప్ప పని చేసే వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం మంచిది కాదు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు తగిన విధంగా సహాయం అందిస్తుంది. సాంకేతికతను వినియోగించుకుని బాధితులకు సహాయపడడంతో పాటు మంత్రులంతా క్షేత్ర స్థాయిలో తీవ్రంగా శ్రమిస్తున్నారు. వైసీపీ నాయకులు కూడా దానిలో పాలు పంచుకోవాలని పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు.

### నేను పర్యటిస్తే ఎలా ఉంటుందో వైసీపీ నాయకులు వస్తే చూపిస్తా

నేను కనిపించడం లేదంటూ, వరదల వేళ విజయవాడ రాలేదంటూ విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకులు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. విపత్తు వేళ నేను క్షేత్ర స్థాయికి వెళ్తే నా చుట్టూ జనం గుమిగూడి సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుంది. పోలీసులు, ఇతర అధికారుల పని తీరుకు విఘాతం



కలుగుతుంది. ఈ కారణం చేతనే అధికారుల సూచన మేరకు క్షేత్ర స్థాయికి రాలేదు తప్పితే మరేమీ కాదు. ఇంకా నాపై విమర్శలు చేయాలి అనుకునే వైసీపీ నాయకులు ఎవరైనా నాతోపాటు పర్యటనకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో స్వయంగా చూపిస్తాను. వైసీపీ నాయకులు ఇళ్లలో కూర్చుని సోషల్ మీడియాలో మాట్లాడడం కాదు. క్షేత్ర స్థాయికి రండి. వరద బాధితులకు మీ వంతు సహాయం చేయండి. అంతేగాని ఆపద వేళ అనవసరపు విమర్శల వల్ల ఏ ప్రయోజనం ఉండదని డిప్యూటీ సీఎం హితవు పలికారు.

### ఇరిగేషన్‌ను గాలికొదిలేసిన గత పాలకులు

గత ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖను పూర్తి గాలికి వదిలేశారు. కనీస నిర్వహణకు కూడా నిధులు ఇవ్వలేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడం వెనుక ఇసుక మాఫియాకి సహకరించడమే ప్రధాన కారణం. చెయ్యేరు నది మీద అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేంత వరద వచ్చినా కనీసం ప్రభుత్వం స్పందించలేదు. చుట్టుపక్కల గ్రామాల వారిని అప్రమత్తం చేయలేదు. అన్నమయ్య డ్యాం లష్కర్ రామయ్య వేలాది మందిని అప్రమత్తం చేసి కాపాడారు. అప్పుడు కూడా ప్రభుత్వం స్పందించలేదు. అది కచ్చితంగా మానవ తప్పిదమే. ప్రస్తుత వరదలు పూర్తిగా ప్రకృతి విపత్తు అని పవన్ కళ్యాణ్ వివరించారు.

### వరద ప్రభావిత ప్రాంతాలకు ఇతర జిల్లాల సిబ్బంది

వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ బాధితులకు ధైర్యం చెబుతున్నారు. యంత్రాంగాన్ని పర్యవేక్షిస్తున్నారు. నేషనల్ డిజాస్టర్ ఫోర్స్, ఎయిర్ ఫోర్స్, నేవీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నీ సమష్టిగా బాధితుల కోసం పని చేస్తున్నాయి. అనుకోని వరదల వల్ల మొత్తం ఆరు జిల్లాలపై ప్రభావం పడింది. ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లాపై అధిక ప్రభావం పడింది. వరదల వల్ల 29 మంది మృతి చెందితే, ఇద్దరు గల్లంతయ్యారు. 200 పశువులు, 59,848 కోళ్లు మృత్యువాతపడ్డాయి. పశువులకు సైతం 131 హెల్త్ క్యాంపులు నిర్వహించి 8,741 పశువులకు వైద్యం అందించాం. 60 పడవలు దెబ్బతిన్నాయి. పంచాయతీరాజ్ పరిధిలో 233 కిలోమీటర్ల మేర రోడ్లు పాడయ్యాయి. 40 రోడ్డు బ్రిడ్జిలు తెగిపోతే, దీనిలో 11 పునరుద్ధరించాం. 41 కల్వర్టులు నాశనం అయితే ఒక కల్వర్టు పునరుద్ధరించాం. 11 సహాయక శిబిరాలు కూడా పాడయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్ తరపున 26 బృందాలు, ఎస్డీఆర్ఎఫ్ తరపున 22 బృందాలు, నేవీ నుంచి రెండు బృందాలు సేవలు అందిస్తున్నాయి. నిత్యావసర వస్తువులు, మెడికల్ కిట్లు డ్రోన్ల ద్వారా అందిస్తున్నాం.

సుమారుగా 386 పంచాయతీలు పూర్తిగా వరదల్లో మునిగిపోయాయి. పంచాయతీ రోడ్లను మెరుగుపర్చేందుకు తక్షణ పనులకు రూ.2.15 కోట్లు, శాశ్వత పనులకు రూ.94 కోట్ల మేర ప్రతిపాదనలు వచ్చాయి. వరద అనంతరం పారిశుద్ధ్యం మెరుగుదలకు, రక్షిత మంచినీరు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాం. 175 బృందాలు విజయవాడ అర్బన్ లో శానిటేషన్ పనులు చేస్తాయి. ఒక్కో బృందంలో ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఇతర నిపుణులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. వరదలు లేని జిల్లాల నుంచి 688 మందిని పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకువస్తున్నాం. వరదల అనంతరం తాగునీటి ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో సూపర్ క్లోరినేషన్ చేసి తాగునీరు అందించనున్నాం. శక్తివంచన లేకుండా పని చేసిన పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకునే బాధ్యత తాను తీసుకుంటానని పవన్ కళ్యాణ్ చెప్పారు.

### వైసీపీవాళ్లూ... జేబులో డబ్బులు తీయాలి

సినిమా రంగంలో అనేకమంది స్పందించి విరాళాలు ప్రకటించారు. మానవతా దృక్పథంతో అందరూ స్పందించాలి. వైసీపీ నాయకులు కూడా ఆపద వేళ అనవసరపు మాటలు మానుకుని జేబులో డబ్బును తీసి విరాళంగా ఇచ్చి ఆదుకోవాలి. సినిమా రంగంలో ఉన్నవారికి సంపాదన కంటే హడావిడి ఎక్కువ ఉంటుంది. ఇతర రంగాల్లో అక్కడి కంటే ఎక్కువ సంపాదన, ఆస్తి ఉంటుంది. సినిమావాళ్ళ దగ్గరకంటే జగన్ దగ్గరే ఎక్కువ సంపద ఉంటుంది.



వారి కుటుంబ సిమెంట్ కంపెనీ విలువే ఎక్కువ ఉంటుంది. ప్రస్తుత విపత్తు వేళ విరాళాల ద్వారా అందరూ తగిన విధంగా స్పందిస్తున్నారు. విరాళం ఇస్తే పారదర్శకంగా వ్యయం చేసి సాయం పక్కాగా అందుతుంది అనే విశ్వాసం కలిగితే కచ్చితంగా స్పందిస్తారు. నేను పంచాయతీలకు వ్యక్తిగతంగా ఇస్తున్న రూ. 4 కోట్లతో ఎలాంటి పనులు పారదర్శకంగా చేస్తారో పరిశీలిస్తాను. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా అభయ హస్తం అందిస్తుంది. అండగా నిలుస్తోంది. పెండింగ్ లేకుండా నిధులను అందజేస్తోంది. రాష్ట్రంలో దారుణమైన ఆర్థిక పరిస్థితుల మీద ఇటీవల శ్వేతపత్రాలు విడుదల చేశాం. అనుకోని విపత్తు వేళ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు బాధితులని ఆదుకునేందుకు ముందుకు రావాలని పవన్ పిలుపు ఇచ్చారు.

### ముందుగా గుర్తించే వ్యవస్థ ఉండాలి

కేంద్ర అటవీశాఖ ఆధ్వర్యంలో అడవులపై పూర్తి స్థాయి పర్యవేక్షణ వ్యవస్థ ఉంటుంది. అడవుల్లో ఏ మాత్రం చిన్న అతిక్రమణ జరిగినా శాటిలైట్ చిత్రాల ద్వారా వాటిని నిమిషాల్లో గుర్తించే సాంకేతికత వారి దగ్గర ఉంది. అలాంటి సాంకేతికత నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువులను ఆక్రమించే వారిపైనా ఉంటేనే ఎప్పటికప్పుడు ఆక్రమణలను గుర్తించవచ్చు. విపత్తుల నుంచి రక్షించుకోగలం. ఒక అక్రమ నిర్మాణాన్ని ధ్వంసం చేసే కంటే.. దాన్ని నిర్మించక ముందే అడ్డుకోవడం ఉత్తమ మార్గం. ఒక నిర్మాణాన్ని లేదా నివాసాన్ని తొలగించాలంటే సామాజిక పరిస్థితులు, న్యాయపరమైన అడ్డంకులు బోలెడు ఉంటాయి. వాటన్నింటినీ సరైన చర్చల ద్వారా, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా మాత్రమే అధిగమించవచ్చు. హైదరాబాద్ లో హైడ్రా చేస్తున్న పని సరైనదే. అయితే ఏ ప్రభుత్వం అయినా ముందుగా నిర్మాణాలు జరగకుండా అడ్డుకోవాలి. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు నివాస కాలనీలు కట్టబెట్టింది. అంటే వరదలతో మునిగిపోయే ప్రాంతాలను ఎంపిక చేసి ప్రజలకు నివాసాలు కేటాయించడం ఎలాంటి చర్యో అర్థం అవుతోంది. క్షేత్ర స్థాయిలో పంచాయతీ లేఅవుట్లు వేసినప్పుడే దాన్ని అడ్డుకుంటే మొదట్లోనే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవచ్చునని డిప్యూటీ సీఎం అన్నారు.

### ఏలేరు వరదపై అప్రమత్తం చేశాము

కృష్ణా నదిలో వరద క్రమంగా తగ్గుతోంది. బుధవారం నాటికి 3.05 లక్షల క్యూసెక్కుల వరద మాత్రమే వస్తోంది. అయితే గోదావరి వైపు క్రమంగా వరద పెరుగుతున్న దృష్ట్యా కాకినాడ కలెక్టర్ ను అప్రమత్తం చేశాం. పిఠాపురం నియోజకవర్గంలో ఏలేరు జలాశయానికి వరద ముప్పు ఉంది. ఇప్పటికే 20.2 టి.ఎం.సి.ల నీరు వచ్చింది. ఈ సాయంత్రానికి కొంత మేర నీళ్ళు కిందకు వదులుతారు. ప్రభావిత ప్రాంతాలను ఇప్పటికే అప్రమత్తం చేశాం. పిఠాపురం నియోజకవర్గ వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలకు శాశ్వత ప్రత్యామ్నాయం, పరిష్కారం చూపేలా ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి ఈ విపత్తు వేళ సాయం అందించేందుకు ముందుకు రావాలని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, డైరెక్టర్ శ్రీ కృష్ణ తేజ పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం
# సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు






- సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు, నగదు అందజేసిన పలువురు ప్రముఖులు, సంస్థలు
- ఉద్యోగ సంఘాల జేఏసీ రూ.120 కోట్ల విరాళం
- విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి

విజయవాడ(చైతన్యరథం): వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు అనేక సంస్థలు, పలువురు వ్యక్తులు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి పలువురు విరాళాలు అందించారు.

1. బీఎస్ఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండీ బలుసు శ్రీనివాసరావు రూ.1 కోటి
2. సినీ నిర్మాత అశ్వనీదత్ రూ.25 లక్షలు
3. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూ.25 లక్షలు (ఆంధ్రప్రదేశ్)
4. సిద్ధార్థ వాకర్స్ క్లబ్ రూ.5 లక్షలు (విజయవాడ)
5. టీడీపీ మహిళా నాయకురాలు రాయపాటి శైలజ రూ.5 లక్షలు (గుంటూరు)
6. డాక్టర్ జి.నళినీ ప్రసాద్ రూ.1 లక్ష (విజయవాడ)
7. పొట్లూరి విజయ్ కుమార్ రూ.1 లక్ష (విజయవాడ)
8. అల్లూరి అచ్యుతరామరాజు రూ.1 లక్ష (కైకలూరు)
9. వల్లభనేని రవి రూ.1 లక్ష విరాళం అందించారు.

**ఉద్యోగ సంఘాల జేఏసీ రూ.120 కోట్ల విరాళం**



రాష్ట్రంలో ఏర్పడిన వరద పరిస్థితులు నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఉద్యోగుల సెప్టెంబర్ నెల జీతం నుంచి ఒక్కరోజు బేసిక్ పే ద్వారా రూ.120 కోట్లు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అంగీకార పత్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర జేఏసీ నేతలు బుధవారం అందజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో జేఏసీ చైర్మన్, ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, సెక్రటరీ జనరల్ పి హృదయ రాజు, ఏపీ యుటీఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, ఎస్టీయు ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఏ విద్యాసాగర్, క్యాపిటల్ సిటీ అధ్యక్షుడు నాగభూషణం, రాష్ట్ర ఎన్జీవో నాయకుడు జగదీష్, రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాసు, పిఏఓ ఉద్యోగుల అధ్యక్షుడు హరినాథ్ బాబు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జానీ బాషా, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఏ సాంబశివరావు, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్, తదితర నేతలు ఉన్నారు. వరద సహాయం నిమిత్తం మొత్తం 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు ఆ విరాళం అందించారు.

**సచివాలయ సంఘం ఉద్యోగుల ఒకరోజు వేతనం విరాళం**



వరద బాధితుల సహాయార్థం ఒక రోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ప్రాంతాలలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలతో మమేకమై, బాధిత ప్రజానీకాన్ని ఆదుకుంటూ, వారికి తక్షణ సహాయం అందేలా చూస్తూ, చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొంది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రికి బాసటగా నిలబడాలనే సదుద్దేశ్యంతో, జీతం నుండి ఒక రోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశామని తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం కలిసిన సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు విరాళానికి సంబంధించిన లేఖను అందజేసింది.

ఈ మేరకు సంబంధిత చెక్కులు, నగదును సీఎం చంద్రబాబు నాయుడును కలిసి అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తమవంతు సాయం అందించామని దాతలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ముందుకొచ్చి తమ దాతృత్వాన్ని చాటుకొని విరాళాలు అందించినందుకు దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.







## మాజీ సీజేఐ ఎన్వీ రమణ రూ. 20లక్షల విరాళం

- ఏపీ, తెలంగాణలకు రూ.10లక్షల చొప్పున



ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ విరాళం అందజేశారు. ఇరు రాష్ట్రాలకు రూ. 10 లక్షల చొప్పున విరాళం ఇచ్చారు. ఈ విరాళాల తాలూకు చెక్కులను ఆయన బుధవారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ భవన్‌ల రెసిడెంట్ కమిషనర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం చేస్తే బాగుంటుందన్నారు. సమాజం కోసం అందరూ ముందుకు వచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా తెలుగు రాష్ట్రాలను ఉదారంగా ఆదుకోవాలని ఎన్వీ రమణ కోరారు.

## పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకున్న స్పీకర్ అయ్యన్న

- ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక నెల జీతం విరాళం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నెలకొన్న వరద పరిస్థితుల నేపథ్యంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు బుధవారం జరగాల్సిన తన పుట్టిన రోజు వేడుకలు రద్దు చేసుకున్నారు. ఈ రోజు నర్సీపట్నంలో జరుపుకునేరు. అంతే కాకుండా రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత విపత్తు పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక నెల జీతం మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ సామర్థ్యానికి అనుగుణంగా సహాయం అందచేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి చేశారు.

# సీఎంఆర్‌ఎఫ్‌కు విరాళాల వెల్లువ

## - సీఎంను కలిసి విరాళాలు అందించిన దాతలు



విజయవాడ(చైతన్యరథం): వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామ్యం అయ్యేందుకు పలువురు దాతలు తమ ఔదార్యాన్ని చూపుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలిసి పలువురు విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారిలో....

1. *నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.25 లక్షలు*
2. *కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ రూ.25 లక్షలు*
3. *ఎల్వీఆర్ సన్స్ క్లబ్ రీడింగ్ కమిటీ సభ్యులు రూ.25 లక్షలు*
4. *చుక్కపల్లి రమేష్ రూ.25 లక్షలు*
5. *ఏపీ పౌల్ట్రీ అసోసియేషన్ రూ. 25 లక్షలు*
6. *గుంటూరు క్లబ్ రూ.10 లక్షలు*
7. *తెనాలి డబుల్ హార్స్ రూ.10 లక్షలు*
8. *ఐఏఎస్ ఆఫీసర్స్ వైఫ్స్ అసోషియేషన్ రూ.5 లక్షలు(అందించిన వారు రేష్మా ప్రసాద్(ప్రెసిడెంట్), పద్మవల్లి(సెక్రటరీ), ప్రభా భాస్కర్, కృష్ణబాబు)*
9. *చిలకమర్రి శ్రీనివాసాచార్యులు రూ. 1,50,000(నగదు)*
10. *షేక్ బాజీ రూ.50,000*
11. *సీ.జగదీష్ సాయి రూ.21,000 (మంత్రి సవితమ్మ కుమారుడు, 6వ తరగతి, కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులు) విరాళం అందించారు..*

విజయనగరం జిల్లా సమాఖ్య తరఫున రూ.10 లక్షల విరాళం

బుడమేరు వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా స్వయం సహాయక సంఘాల సమాఖ్య ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి పది లక్షల రూపాయల విరాళం ఇచ్చారు. విజయనగరం జిల్లా సమాఖ్య నాయకులు రూ. 10 లక్షల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకిస్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి కె వెంకట సత్యవతి, గంట్యాడ మండల సమాఖ్య అధ్యక్షురాలు పి జనని, జిల్లా సమాఖ్య మేనేజర్ పి సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఈ మేరకు సంబంధిత చెక్కులు, నగదును సీఎం చంద్రబాబుకు అందించారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలిచేందుకు వస్తున్న ప్రతి ఒక్క దాతకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.























# వరద బాధితులకు సినీప్రముఖుల ఆపన్న హస్తం

అమరావతి (చైతన్యరథం): భారీ వర్షాల కారణంగా వరద ముంపునకు గురైన రెండు తెలుగు రాష్ట్రాల ముంపు బాధితులకు సాయం అందించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ముందుకు వస్తున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి భారీగా విరాళాలు అందిస్తూ ఉదారతను చాటుతున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలకు తెలుగు చిత్ర సీమకు చెందిన వారు విరాళాలు అందిస్తున్నారు. ఇప్పటికే బాలకృష్ణ, ఎన్‌టీఆర్, మహేష్ బాబు, వైజయంతీ మూవీస్ అధినేత అశ్వనీదత్, యువ హీరోలు సిద్ధు జొన్నలగడ్డ, విష్వక్సేన్ తదితరులు వరద సహాయ నిధికి విరాళాలు ప్రకటించా. తాజాగా హీరోలు చిరంజీవి, ప్రభాస్, అల్లు అర్జున్, రాంచరణ్ సీఎం సహాయనిధికి విరాళాలు ప్రకటించారు.



**ప్రభాస్** రూ.2 కోట్లు విరాళంగా అందించనున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. ఇరు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌లకు చెరో రూ. కోటి ఇవ్వనున్నట్లు పేర్కొంది.



**మెగాస్టార్ చిరంజీవి** కూడా తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి విరాళం ప్రకటించారు. ఏపీ, తెలంగాణకు చెరో రూ. 50లక్షల చొప్పున ఇస్తున్నానని తెలిపారు. వరదలతో రెండు రాష్ట్రాల్లో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు తనను కలచివేస్తున్నాయని చిరు ట్వీట్ చేశారు. పదుల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని అన్నారు. ఈ విపత్కర పరిస్థితులు త్వరగా తొలగిపోవాలని మెగాస్టార్ ఆకాంక్షించారు. మనందరం ఏదో విధంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు రాష్ట్రాలలో ప్రజల ఉపశమనానికి తోడ్పాటుగా నా వంతుగా కోటి రూపాయలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కు చెరో 50 లక్షలు) విరాళంగా ప్రకటిస్తున్నాను.



అలాగే **అల్లు అర్జున్** కూడా రెండు రాష్ట్రాలకు రూ. 50 లక్షల చొప్పున రూ.కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ కష్ట సమయం తొలిగిపోయి, రెండు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని తాను దేవుణ్ని ప్రార్థిస్తున్నానని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



వర్షాలు, వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు మనం తోడుగా, అండగా ఉన్నామంటూ చేయూత అందించాల్సిన సమయం ఇదేనని **రామ్ చరణ్** అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపిరూ. కోటి విరాళాన్ని ప్రకటించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌కు కోటి రూపాయలు (రూ. 50 లక్షల చొప్పున) విరాళంగా ప్రకటిస్తున్నానన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ పరిస్థితి నుంచి త్వరగా బయటపడాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని రామ్ చరణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

**ఇప్పటి వరకు సినీ ప్రముఖుల విరాళాలు..**

పవన్ కళ్యాణ్: ఏపీకి రూ. 5 కోట్లు, తెలంగాణకు రూ. కోటి
ప్రభాస్: ఏపీకి రూ. కోటి, తెలంగాణకు రూ. కోటి
చిరంజీవి: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
బాలకృష్ణ: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
మహేష్ బాబు: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
రామ్ చరణ్: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
ఎన్టీఆర్: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
అల్లు అర్జున్: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
అక్కినేని కుటుంబం, గ్రూప్ కంపెనీస్: ఏపీకి రూ. 50 లక్షలు, తెలంగాణకు రూ. 50 లక్షలు
త్రివిక్రమ్, రాధాకృష్ణ, నాగవంశీ: ఏపీకి రూ. 25 లక్షలు, తెలంగాణకు రూ. 25 లక్షలు
వైజయంతీ మూవీస్: ఏపీకి రూ. 25 లక్షలు, తెలంగాణకు రూ. 20 లక్షలు
సిద్ధు జొన్నలగడ్డ: ఏపీకి రూ. 15 లక్షలు, తెలంగాణకు రూ. 15 లక్షలు
విశ్వక్ సేన్: ఏపీకి రూ. 5 లక్షలు, తెలంగాణకు రూ. 5 లక్షలు
వెంకీ అట్లూరి(దర్శకుడు): ఏపీకి రూ. 5 లక్షలు, తెలంగాణకు రూ. 5 లక్షలు
అనన్య నాగళ్ల: ఏపీకి రూ. 2.5 లక్షలు, తెలంగాణకు రూ. 2.5 లక్షలు
యాంకర్ స్రవంతి చొక్కారపు: ఏపీకి రూ. లక్ష, తెలంగాణకు రూ. లక్ష
బన్నీ వాస్: 'ఆయ్' సినిమా ఈ వారం కలెక్షన్స్‌లో 25 శాతం ఏపీకి
కోట శ్రీనివాసరావు: ఏపీకి రూ. లక్ష
అలీ: ఏపీకి రూ. 3 లక్షలు, తెలంగాణకు రూ. 3లక్షలు





# డిప్యూటీ సీఎం పవన్ భారీ విరాళం

- రూ.6 కోట్లు ఇస్తానని ప్రకటన
- ముంపునకు గురైన 400 పంచాయతీలకు రూ.4 కోట్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి
- ఇప్పటికే ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి విరాళం ప్రకటన
- పంచాయతీ రాజ్ ఉద్యోగుల విరాళం రూ.14 కోట్లు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. పవన్ ఇప్పటికే వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు విరాళం ప్రకటించిన విషయం విదితమే. ఆ కోటి రూపాయలకు అదనంగా బుధవారం మరో ఐదు కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. వరద ముంపు బారిన పడ్డ 400 గ్రామ పంచాయతీలకు రూ. లక్ష చొప్పున రూ.4 కోట్లు వ్యక్తిగతంగా విరాళం ప్రకటించారు. ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాలకు పంపిస్తానని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ తెలియచేస్తారని.. ఆ ప్రకారం వరద ముంపుతో ఉన్న పంచాయతీలకు విరాళాలు పంపిస్తానన్నారు.

అలాగే తెలంగాణ వరద బాధితులకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి విరాళం ప్రకటించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మొత్తం అందజేస్తానని చెప్పారు.

**ఉద్యోగుల భూరి విరాళం**

పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ ఉద్యోగులు వరద బాధితులకు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధికి తమ ఒక్క రోజు జీతాన్ని విరాళంగా ప్రకటించారు. పంచాయతీరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు బుధవారం పవన్ కళ్యాణ్‌ని కలిసి 1.64 లక్షల మంది ఉద్యోగుల ఒక్క రోజు మూల వేతనం రూ. 14 కోట్లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం రూ. 75 లక్షలు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఉద్యోగులు రూ. 10 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇస్తున్నట్లు లేఖలు అందచేశారు. ఉద్యోగులను ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

# యుద్ధప్రతిపదికన పారిశుద్ధ్య పనులు





విజయవాడ(చైతన్యరథం): వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పురపాలక శాఖ వేగవంతం చేసింది. వరద నీరు తగ్గిన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపడుతోంది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3,454 మంది పారిశుధ్య కార్మికులతో పాటు 450 మంది ప్రజారోగ్య విభాగం సిబ్బంది, ఇతర మున్సిపాలిటీల నుంచి రప్పించిన 5,889 మంది పారిశుధ్య సిబ్బందితో పనులు చేపడుతున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలవరకూ రోడ్లపై చెత్త, బురద తొలగించేందుకు 4498 మంది కార్మికులు విధుల్లో పాల్గొన్నారు. 48 ఫైర్ ఇంజన్‌ల ద్వారా వీధుల్లో, ఇళ్లలోకి చేరిన మురుగును తొలగిస్తున్నారు. వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మొత్తం 149 సచివాలయాల పరిధిలో ఉన్న 32 వార్డుల్లో వరద ప్రభావం ఉంది.















# దేశం విడిచి పారిపోయేందుకు జగన్‌రెడ్డి ప్లాన్?

- ఇప్పటికే లండన్‌లో ఆస్తులు కొన్నట్లు తేల్చిన సీబీఐ
- ఇక్కడ దోచిన బ్లాక్‌మనీ అక్కడ వైట్ చేసే యత్నమేనా?
- పదేపదే లండన్ పర్యటనపై ప్రజల్లోనూ అనుమానాలు

ప్రజలు ఇచ్చిన తీర్పుకు మతిపోయి జగన్‌రెడ్డి అనిశ్చితిలో ఉన్నారు. బోనులో పడక ముందే తుర్రుమనేందుకు చూస్తున్నాడని ప్రజల్లో అనుమానాలున్నాయి. జగన్ పదేపదే లండన్‌కు చెక్కేయడం..అక్కడే స్థిరపడేందుకు ఆస్తులు కూడేయడం..దీవులను కొనేయ డంపై విమర్శలు గుప్పుమంటున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సొమ్ముతో ప్రత్యేక విమానాల్లో లండన్‌కు తిరిగిన జగన్‌రెడ్డి..అధికారం పోయాక కూడా పదేపదే లండన్‌కు వెళ్లడం అనుమానాలకు తావిస్తోంది. వైసీపీ ఓడిన నాటి నుంచి ప్రజలకు దూరంగా ఉన్న ఆయన.. బెంగళూరు, హైదరాబాద్‌లలో మాత్రమే నేతలతో మంతనాలు జరుపుతూ అప్పు డప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వస్తున్నాడు. నేతలు పార్టీని వీడుతున్నా... ప్రజలు కష్టాల్లో ఉన్నా తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మళ్లీ ఇప్పుడు లండన్‌కు తుర్రుమనేందుకు రెడీ అవడం.. మరోవైపు ఆ పార్టీలో కీలకంగా ఉన్న నేతలు అడ్రస్ లేకుండాపోవడం వైసీపీ మనుగడపై ఆ పార్టీ శ్రేణులే అనుమానం వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

**దోచుకున్నది దాచుకోవడానికేనా?**

తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, తాను అధికారం చేపట్టాక పోగేసిన అక్రమ సొమ్మంతా సక్రమ మార్గంలోకి మళ్లించి దాచేందుకు జగన్ పదేపదే లండన్ వెళ్లే ప్రయ త్నాలు చేస్తున్నాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాను జైలుకుపోవడం ఖాయమని తెలియగానే జగన్ లండన్‌కు తుర్రుమని అక్కడే స్థిరపడేందుకు ముందే పక్కా ప్లాన్ చేస్తున్న ట్లు జనం చర్చించుకుంటున్నారు. ఇప్పటికే జగన్‌కు నమ్మిన బంట్లుగా ఉన్న వారు ఒక్కొక్క రుగా ఆయనకు దూరం అవుతున్నారు. ఇదంతా అర్థం అయ్యే చిప్పకూడు తినడం కంటే ముందే దేశాన్ని వీడి చెక్కేయడమే మేలని జగన్ భావిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఇలా జరిగితే రాష్ట్రంలో వైసీపీ కనుమరుగు అవడం ఖాయం..జగన్‌ను చూసు కుని విర్రవీగిన నేతలకు తోకలు తెగడం తథ్యం అని జనం భావిస్తున్నారు.

**కామాసురల నాయకుడికి కోరి తెచ్చుకున్న కష్టాలు**

కామాసురలకు నాయకుడిగా ఉన్న జగన్‌రెడ్డికి ఇక్కడ ఉంటే కష్టాలు తప్పవని భవిష్యత్ గోచరించే తుర్రుమనేందుకు ఆలోచన చేసి ఉండవచ్చు. గోరంట్ల మాధవ్, అంబటి రాంబా బు, విజయసాయిరెడ్డి, అనంతబాబు, అవంతి, సజ్జల, దువ్వాడ శ్రీనివాస్ లాంటి కామాం ధులకు పార్టీలో పదవులు ఇచ్చి జగన్ రెడ్డి పెద్ద తప్పు చేశాడని, మహిళా సమాజాన్ని కిం చపరిచే నేతలను వెంట తిప్పుకుంటూ పాడు పనులను ప్రోత్సహించడం వల్లనే జగన్‌కు దేశం విడిచి పారిపోయే దుస్థితి వచ్చిందని ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి. అందుకే ముందే లండన్‌లో శాశ్వతంగా ఉండేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవేళ అక్కడికి వెళ్లకపోయినా వైసీపీ నేతలు చేసిన అక్రమాలతో పాటు ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తే అవి అన్నీ జగన్‌కే చుట్టుకుని మళ్లీ ఆయన కట కటాల్లోకి వెళ్లడం ఖాయమని చెప్పుకుంటున్నారు.

**వైసీపీని వీడుతున్న నేతలు**

ఒక్క ఛాన్స్ అని అధికారం ఇస్తే రాష్ట్రంలో దోపిడీకి కాదేది అనర్హం అన్నట్లు వైసీపీ నేతలు రెచ్చిపోయారు. ఇసుక, మైనింగ్, రేషన్, మద్యం దేన్నీ వదలకుండా దండుకున్నారు. 30 ఏళ్లు శాశ్వతంగా అధికారంలో ఉండాలని కన్న కలలు కల్లలు కావడంతో దోపిడీదారులకు నాయకుడిగా ఉన్న జగన్‌రెడ్డి ఆశలు ఆవిరయ్యాయి. దోచుకున్న నేతలు కలుగుల్లోకి పోయి దాక్కున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదలకూడదని జనం డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేని పార్టీలో ఉండటం కంటే గౌరవప్రదం గా ప్రజా శ్రేయస్సు కోరే పార్టీలోకి వెళ్లడం మేలని చాలామంది వైసీపీ నేతలు ఆ పార్టీని వీడి టీడీపీలోకి జారుకుంటున్నారు.

**తప్పుడు నేతలు... తప్పుడు ప్రచారాలు**

మంచి జరిగితే రాక్షసులకు నిద్ర పట్టదు.. ఎలాగైనా ఆ మంచిని అడ్డుకుని నాశనం చేయా లని చూస్తుంటారు. రాష్ట్రంలో మంచి పనులు జరుగుతుంటే దాన్ని అడ్డుకునేందుకు నేడు రాక్షసులకంటే ఘోరంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తుండడాన్ని జనమే ఛీకొడుతున్నారు. అమరావతిలో వరద నీరు రాకపోయినా తప్పుడు ఫేక్ ప్రచారాలకు తెరలేపారని ఆ పార్టీ అధినేత ముందే జనాలు దుయ్యబట్టారు. వరదలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు పావలా సాయం చేయకపోగా ప్రభుత్వంపై బురదజల్లడాన్ని ఖండిస్తున్నారు. దుర్గుణాలకు ఆలవాల మైన నేతలు ఉన్న పార్టీలో అటువంటి అవ లక్షణాలతో ఫేక్ ప్రచారాలు చేయడంలో వింతే ముంది. రాష్ట్రాన్ని అంధకారంలో ఉంచడమే వారి లక్ష్యం. రాష్ట్ర ప్రజలు బాగుపడితే ఓర్వ లేరు..సహించలేదు. అందుకే అలాంటి తప్పుడు నేతలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పి అటువంటి తప్పుడు ప్రచారాలను తాము నమ్మడం లేదని నిరూపించారు. తప్పుడు విధానాలను, తప్పు డు ప్రచారాలు నమ్ముకుంది కాబట్టే వైసీపీ అంత ఘోరంగా ఓటమిపాలైంది.

**ప్రజా నాయకుడు చంద్రబాబు వల్లనే రాష్ట్రంలో వెలుగులు**

విజన్ 2022 అని అనాడే చెప్పిన చంద్రబాబు ముందుచూపు ఆలోచన సాటిలేనిది. హైద రాబాద్‌ను అభివృద్ధి చేయడంలో నాడు చంద్రబాబు భూమిక చాలా కీలకమైనది. నేడు ఆయన అనుభవం ఏపీకి చాలా అవసరం. చంద్రబాబు ముందు చూపు ఆలోచనలే ఏపీలో వెలుగులు నింపుతుంది.. అభివృద్ధి పరుగులు పెడుతుంది అని జనం భావిస్తున్నారు. భావి తరాల భవిష్యత్ గురించి ఆలోచించే చంద్రబాబు వల్లనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసిస్తున్నారు. 2047 నాటికి ఏపీని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దేలా చంద్రబాబు కృషి చేస్తారని నమ్ముతున్నారు. తెలుగు ప్రజల మేథస్సు అమోఘమని.. తెలుగు ప్రజలను ప్రపంచంలో నెంబర్ వన్‌గా ఉంచడమే చంద్రబాబు లక్ష్యమని ప్రజలే ఉద్ఘాటిస్తుండటం చూస్తే చంద్రబాబు ప్రజల్లో ఏ విధమైన ముద్ర వేసుకున్నారో స్పష్టమవుతోంది.

- కె.ఎస్.జవహర్,
మాజీ మంత్రి



# కదిలివచ్చిన దాతలు మంత్రి లోకేష్‌కు విరాళాల అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులకు చేయూత నిచ్చేందుకు పెద్దఎత్తున దాతలు కదిలివస్తున్నారు. మంత్రి లోకేష్‌ను బుధవారం రాత్రి కలిసి గుంటూరు లోటస్ ఇన్ ఫ్రా ప్రతినిధులు కె.వంశీ కృష్ణ, రాంబాబు, చిన్న అంకారావు, శ్రీనివాసరావు. కలిసి రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. ఏలూరుకు చెందిన ప్రవాస భారతీయులు మేకా వినయ్ బాబు, సామినేని పవన్ కుమార్ (గోళ్ళమూడి) రూ.10లక్షల విరాళం అందజేశారు. సిటీ కేబుల్ ఎండీ సాయి రూ.5 లక్షలు అందజేశారు. పెద్దఎత్తున స్పందిస్తున్న దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.





# ముంపు ప్రాంతాల్లో మంత్రి ఆనం పర్యటన



విజయవాడ(చైతన్యరథం): విజయవాడ నగరంలో వరద ముంపునకు గురైన 1,5,7 వార్డుల్లో వరద బాధితులకు మంచినీళ్లు, ఆహార పదార్థాల పంపిణీని ఆయా వార్డులకు ఇన్‌చార్జిగా వున్న దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి బుధవారం పర్యవేక్షించారు. ఇన్‌చార్జి అధికారైన కన్నబాబుతో కలిసి వరద బాధితులకు అందే సదుపాయాలు, ఆహార పదార్థాల పంపిణీపై చర్చించి అందరికీ అందే ఏర్పాటు చేశారు. బాధితులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి కుమార్తె కైవల్య రెడ్డి కూడా బాధితులకు మంచి నీటిని అందించారు.

**పొంచి ఉన్న మరో ముప్పు**

## నేడు రాష్ట్రానికి భారీవర్ష సూచన

అమరావతి: వరద ముంపు నుంచి తేరుకుంటున్న రాష్ట్రానికి మరోసారి వర్షం ముప్పు పొంచిఉంది. ఉత్తరాంధ్రను, పశ్చిమ బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతం అనుకొని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ శాఖ బుధవారం తెలిపింది. ఇది గురువారం నాటికి అల్పపీడనంగా ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా.. పల్నాడు, ఏలూరు, ఎన్‌టీఆర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి భారీ ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రజలను అలర్ట్ చేశారు.

# సహాయక చర్యల్లో హోంమంత్రి అనిత

**వరద ప్రాంతాల్లో పర్యటన - ఆహార పొట్లాల నాణ్యత పరిశీలన**

విజయవాడ(చైతన్యరథం): నగరంలోని శాంతినగర్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం హోంమంత్రి వంగలపూడి అనిత సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఆమె వెంట తుని ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఉన్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు స్వయంగా అందించారు. ఆహార పొట్లాల నాణ్యతను పరిశీలించారు. తయారు చేసిన ఆహార పొట్లాలు వెంటనే బాధితులకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరద బాధితులకు సహాయం అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు.



చైతన్యరథం







# వరద సహాయ చర్యల్లో ముమ్మరంగా టీడీపీ శ్రేణులు

◆వారి సేవలను పార్టీ గుర్తిస్తుంది

◆పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

విజయవాడ(చైతన్యరథం): విజయవాడలో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించేందుకు 1800 మందికి పైగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలకు విజయవాడలోని వేర్వేరు చోట్ల సహాయ కార్యక్రమాల బాధ్యతలు అప్పగించామన్నారు. చంద్రబాబు ఎప్పటికప్పుడు ఇస్తున్న ఆదేశాలకు అనుగుణంగాపార్టీ శ్రేణులను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని వివరించారు. ఎక్కడ సమస్య ఎదురవుతుంటే అక్కడ బాధితులకు అందుబాటులో ఉండేలా వీరంతా పనిచేస్తున్నారన్నారు. విజయవాడ సెంట్రల్, విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, మైలవరం, గన్నవరం నియోజకవర్గాల్లో కార్యకర్తలకు వివిధ సహాయ కార్యక్రమాల బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ఎమ్మెల్యేలు, మంత్రులు వారికి అప్పగించిన బాధ్యతలను 36 వార్డులు, మండలాల్లో 1761 మంది కార్యకర్తలు



నిర్వర్తిస్తున్నారని చెప్పారు. 36 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల నేతృత్వంలో 1112 మంది 36 బృందాలుగా క్షేత్రస్థాయిలో సహాయ కార్యక్రమాల్లో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 11 మంది మంత్రుల నేతృత్వంలో 240 మంది కార్యకర్తలు సహాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. 9 మ్యాప్డ్ వలంటీర్ల బృందాలు 409 మంది కార్యకర్తలతో పనిచేస్తున్నాయన్నారు. వీరంతా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి మంత్రి లోకేష్ ఇస్తున్న మార్గదర్శకాలకు అనుగుణంగా సహాయం అందాల్సిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా దృష్టిపెట్టేటట్టుగా పని చేస్తున్నారని చెప్పారు. ఈ బృందాలు చాలా కష్టతరమైన పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి మరీ వారికి ప్రభుత్వ సహాయం అందేటట్టుగా సేవలు అందిస్తున్నాయని చెప్పారు. గత మూడు రోజులుగా టీడీపీ కార్యకర్తలు ముంపు బాధితులకు సేవలందిస్తున్నారని పల్లా శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే చాలా ప్రాంతాలు విద్యుత్తు పునరుద్ధరణకు నోచుకోని పరిస్థితుల్లోనే ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాలకు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఇప్పటికీ చాలామంది కి మూడు పూటలా భోజనం ఇతర ఆహార పదార్థాలను అందిస్తున్నారని చెప్పారు. దాదాపు 150 మందికి పైగా గర్భిణలను ఆస్పత్రికి తరలించి వారికి వైద్య సాయం అందుబాటులో ఉండేట్టుగా చూస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఈ విధులు నిర్వర్తిస్తున్న కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా గుర్తుంచుకొని అధినాయకత్వానికి వారి చొరవను తెలియజేస్తుందని పల్లా శ్రీనివాస్ తెలిపారు.



## భీమిలి బీచ్‌లో..

# విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమ నిర్మాణాల కూల్చివేత

విశాఖపట్నం: వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ అధికారులు ఝలక్ ఇచ్చారు. భీమిలి తీరంలో సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నేహారెడ్డి నిర్మించిన అక్రమ కట్టడాలను జీవీఎంసీ అధికారులు కూల్చివేశారు. భీమిలి జోన్ పట్టణ సహాయ ప్రణాళిక అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం బీచ్ ఒడ్డున హోటల్ నిర్మాణం కోసం వేసిన కాంక్రీట్ పిల్లర్స్, గోడలు ఇతర నిర్మాణాల తొలగింపు పనులు ప్రారంభించారు. కూల్చివేతల నేపథ్యంలో భీమిలి పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కూల్చివేతలను ఎవరూ అడ్డుకోకపోవడంతో సజావుగా జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

విశాఖలో విజయసాయిరెడ్డి తన కుమార్తె నేహారెడ్డి పేరుతో ఏకంగా బీచ్‌నే కబ్జా చేయబోయారు. భీమిలి బీచ్ లో అడ్డంగా గోడ కూడా కట్టేశారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో విశాఖలో చేయని దందా లేదు. విజయసాయిరెడ్డి అల్లుడు, ఆయన కంపెనీల పేరుతో వందల ఎకరాలు కొనుగోలు చేశారు. మరికొన్ని వందల ఎకరాలు ప్రభుత్వం నుంచి రాయించుకున్నారు. తన కుమార్తె కొనుక్కుంటే తనకేం సంబంధం అని విజయసాయి రెడ్డి ఎదురుదాడి కూడా చేశారు. భీమిలి దగ్గర ఫైవ్ స్టార్ హోటల్ కడతామని చెప్పి భూమిని కబ్జా చేసి.. ఇప్పుడు ఆ బీచ్ కు అడ్డంగా గోడకట్టేశారు.

ఇక్కడి అక్రమ నిర్మాణాలపై జనసేన నేత మూర్తి యాదవ్, మరి కొందరు కూటమి నేతలు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నేహారెడ్డి కూడా హైకోర్టును ఆశ్రయించారు. అయితే సింగిల్ జడ్జి ధర్మాసనం ..ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. మరోపక్క అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదంటూ ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్‌ను పిటిషనర్లు ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంలో కోర్టు స్టే లేనప్పుడు అధికారులు అక్రమ నిర్మాణాలను నిబంధనల ప్రకారం తొలగించవచ్చని హైకోర్టు తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే, అక్రమ కట్టడం అయితే కూల్చివేయొచ్చని కోర్టు స్పష్టం చేసింది. దీంతో అధికారులు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. అయితే ఈ కూల్చివేతల్ని అడ్డుకోవడానికి ఒక్క వైసీపీ నేత కూడా రాలేదు. కనీసం విజయసాయిరెడ్డికి చెందిన ఆస్తి అని పరిశీలించడానికి కూడా ఎవరూ రాలేదు. దాంతో కూల్చివేతలు సాఫీగా సాగిపోయాయి. కూల్చివేతల పట్ల విశాఖ నగరవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా నాయకులు పాల్పడిన మరిన్ని భూఅక్రమాలపై చర్యలు తీసుకోవాలని వారంతా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వైసీపీ నేతలకు హైకోర్టులో చుక్కెదురు

◆ముందస్తు బెయిల్‌కు తిరస్కరణ

◆టీడీపీ కేంద్ర కార్యాలయంపై, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులు



అమరావతి: రాష్ట్ర హైకోర్టులో వైసీపీ నేతలకు చుక్కెదురయింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న వైసీపీ నేతలకు ముందస్తు బెయిల్ ఇచ్చేది లేదని హైకోర్టు స్పష్టం చేసింది. వాస్తవానికి ఈ కేసును బుధవారం ఉదయమే విచారించిన హైకోర్టు.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే, బెయిల్ నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేయాలని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు హైకోర్టును కోరారు. ఇందుకు సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని వైసీపీ నేతల న్యాయవాదులు వాదించారు. అయితే, సుప్రీంకోర్టు ఎప్పుడూ ఇలాంటి తీర్పు ఇవ్వలేదని టీడీపీ తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. తీర్పులను పరిశీలించిన ధర్మాసనం..సాయంత్రం తన తీర్పును వెలువరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే ప్రసక్తే లేదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, నందిగం సురేష్, తలశిల రఘురామ్‌తో పాటు 14 మందికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు తిరస్కరించింది. ఇక చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేష్‌కు సైతం బెయిల్ తిరస్కరించింది. మాజీ మంత్రి జోగి రమేష్‌ని ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కి పిలిపించి రెండుసార్లు విచారణ జరిపారు. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో వీరందరినీ పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

పదవులు, అధికారం శాశ్వతం కాదని ఆ రెండూ కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు రోజూ చెపుతూనే ఉన్నారు. అయితే ఇదే విషయం అధికారంలో ఉన్నప్పుడు జగన్‌తో సహా వైసీపీలో ఎవరూ గుర్తుపెట్టుకోలేదు. మళ్ళీ మనమే అధికారంలోకి వస్తాం.. మరో 30 ఏళ్ళు మనమే అధికారంలో ఉంటామనే జగన్ మాటలని గుడ్డిగా నమ్మి, చెలరేగిపోయారు. వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు ఆ పార్టీ నేతలు, కిందిస్థాయి కార్యకర్తలు రెచ్చిపోయి ప్రవర్తించారు. విపక్ష నేతలు, వారి ఆస్తులపై విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారు. ఈ క్రమంలోనే 19 అక్టోబర్ 2021న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డాయి. పార్టీ ఆఫీసులోకి దూసుకొచ్చి.. కార్యాలయాన్ని మొత్తం ధ్వంసం చేశారు. ఆఫీసులో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలపైనా దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆఫీసులోని ఫర్నీచర్ మొత్తం ధ్వంసమైంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అప్పట్లో ఈ కేసును మరుగున పడేశారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వం మారడంతో పరిస్థితి తలకిందులయింది. ఈ కేసులపై పోలీసులు ఇప్పుడు సీరియస్‌గా దృష్టి సారించటంతో వైసీపీ నేతలకు అరెస్ట్‌ల భయం పట్టుకుంది.

### నందిగం పరారీ..

ఇలాఉంటే పోలీసులు వస్తారనే సమాచారంతో మాజీ ఎంపీ నందిగం సురేష్ పారిపోయినట్లుగా తెలుస్తోంది. ఆయనను అరెస్ట్ చేసేందుకు ఇంటికి వెళ్లగా..అక్కడ లేకపోవడంతో పోలీసులు వెనుదిరిగారు. ఆయన ఎక్కడికి వెళ్ళారని పోలీసులు ఆరా తీస్తున్నారు.

# తీరప్రాంత గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు

- ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు
- వ్యాధులు ప్రబలకుండా వైద్యశిబిరాలు, పారిశుధ్య పనులు
- లంకెవానిదెబ్బలో వరదలు రాకుండా రిటర్నింగ్ వాల్
- పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తాం
- కృష్ణా కరకట్ట బలోపేతం, ఎత్తు పెంచేందుకు కృషి చేస్తాం
- మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్
- కృష్ణా పరివాహక, బాపట్ల జిల్లా ముంపు గ్రామాల్లో పర్యటన





రేపల్లె (చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రేపల్లె మండలంలోని కృష్ణా నది పరివాహక ప్రాంత గ్రామాలైన పెనుమూడి నుంచి లంకెవానిదెబ్బ వరకు బుధవారం వారు పర్యటించారు. ఈ సంద ర్భంగా లంకెవానిదెబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ నుంచి అనుక్షణం పర్యవేక్షిస్తున్నా రని తెలిపారు. పునరావాస కేంద్రాలలో బాధిత కుటుంబాలకు తాగునీరు, ఆహారం, పాలు, మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. వరద తీవ్రతను ఎప్పటికప్పుడు అంచ నా వేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కృష్ణా తీరప్రాంత ప్రజలకు పెను ప్రమాదం తప్పిందని అన్నారు. కృష్ణా నదికి గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున వరద వచ్చినా ఆపగలిగామంటే సీఎం చంద్రబాబు స్వయంగా పర్యవేక్షణ, నాయకులు, అధికారుల సమష్టి కృషి కారణమని తెలిపారు. చంద్రబాబు ఇంత పెద్ద విపత్తు ను కుటుంబ సమస్యగా తీసుకుని అప్రమత్తం చేయడంతో విపత్తు నుంచి బయటపడినట్టు చెప్పారు.

**గ్రామాల్లో వైద్యశిబిరాలు, పారిశుధ్య పనులు**

వరద తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాపించే వంటి వ్యాధులు, విషజ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటు పారిశు ధ్యంపై ప్రత్యేక శ్రద్ధతో పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు. వరద ముంపు ప్రాంతాలైన రుద్రవరం, పిరాట్లంక చెనుపల్లివారిపాలెం, గంగడిపాలెం, రాజు కాలువ తీరప్రాంతమైన లంకెవాని దిబ్బ గ్రామాలను పరిశీలించటం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నివేదికలను తయారుచేసి సీఎం దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. కృష్ణా నది కరకట్టను అప్పటి బ్రిటీష్ వారు నిర్మించారని, 150 ఏళ్లుగా కరకట్టను పటిష్టం చేయకపోవడంతో అన్ని చోట్ల బలహీన పడిందని చెప్పారు. కరకట్ట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎత్తు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.

**లంకెవానిదెబ్బలో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు**

తీరప్రాంత గ్రామాలలో కరెంటు పోతే దాదాపు 16 గంటల పాటు విద్యుత్ సౌకర్యం లేక చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్య ను పరిష్కరించే దిశగా ముందుకు వెళతామన్నారు. దెబ్బతిన్న విద్యుత్ వైర్లను, స్తంభాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. లంకెవాని దెబ్బ గ్రామంలో వరద ముంపు నకు గురికాకుండా ఉండేందుకు దాదాపు 5 కిలోమీటర్ల మేర సముద్రంలో రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఎటువంటి వరదలు రాకుండా చర్య లు చేపడతామని తెలిపారు.

**రొయ్యల చెరువుల పరిశీలన**

బాపట్ల జిల్లాలోని ముంపు గ్రామాల్లోనూ ఇద్దరు మంత్రులు పర్యటించారు. రేపల్లె మం డలంలోని మైనేనివారిపాలెం, మొర్తడ, చక్రగడ్డ గ్రామాల్లో వరదలకు దెబ్బతిన్న రొయ్యల చెరువులను పరిశీలించారు. అవి ఎలా దెబ్బతిన్నాయో స్థానిక రైతులను అడిగి తెలుసుకు న్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లాలో వరదలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. తద్వారా నష్టపోయిన అన్నదాతలకు పంట నష్టం సాయం అందిస్తామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధర్‌రావు, గూడపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఉచితంగా నిత్యావసరాలు



- నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం
- పాడైన కరెంట్ మీటర్ల స్థానంలో కొత్త మీటర్లు
- దెబ్బతిన్న గృహాల మరమ్మతులకు తక్షణ చర్యలు
- నీటిని తోడించి విద్యుత్ పునరుద్ధరణకు పనులు
- విద్యార్థులకు 15 రోజుల్లో కొత్త సర్టిఫికెట్లు
- దాతలు సాయమందించడం అభినందనీయం
- సమాచార, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

పెనమలూరు (చైతన్యరథం): వరద బాధితు లను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుం దని, బియ్యం, కందిపప్పు, నూనె తదితర నిత్యా వసరాలు అందించడం జరుగుతుందని సమా చార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. మంత్రి బుధవారం తాడిగడప మున్సిపాలిటీ యనమల కుదురు, పెనమలూరు మండలం కరకట్టపై పెదపులిపాక శ్రీనగర్ కాలనీ ముంపు ప్రాంతా ల్లో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, స్థానిక నాయకులతో కలిసి పర్యటిం చారు. బాధితుల తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ప్రకాశం బ్యారేజీ నిర్మించాక ఎన్నడూ ఊహించని విధం గా కృష్ణా నదికి వరద రావడం, వేలాది మంది నిరాశ్రయులు కావడం ఇదొక ప్రకృతి వైపరీత్య మన్నారు. దీనిని ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు ప్రణాళికతో సర్వశక్తులు ఒడ్డుతు న్నారని చెప్పారు. ఆధునిక సాంకేతిక విధానాలు వినియోగించేలా చూడటమే కాకుండా స్వయంగా జేసీబీపై వరద ప్రాంతాల్లో పర్యటించారని తెలిపారు.

**వరద తగ్గిన వెంటనే నష్టం అంచనా**

200 బోట్లు, 7 హెలికాప్టర్లు, 40 డ్రోన్‌లు వినియోగించి ముంపు ప్రాంతాల్లో బాధితుల కు ఆహారం, తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు తాము సర్వం కోల్పోయామని ఆదుకోవాలని కోరారు. విద్యార్థుల సర్టిఫికెట్లు తడిచి పాడ య్యాయని, కొంతమంది తమ ఇంటి డాక్యుమెంట్లు పాడయ్యాయని మంత్రి దృష్టికి తెచ్చా రు. వర్షాలు, వరద తగ్గగానే జరిగిన నష్టం అంచనా వేసి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో నీటిని తోడించి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పాడైన కరెంటు మీటర్ల స్థానంలో ఉచితంగా కొత్త మీటర్లు అందించడం, పాడైన గృహాలకు మరమ్మతులు కూడా చేయించేలా కృషి చేస్తున్నామని తెలి పారు. మానవతా దృక్పథంతో దాతలు, ఎన్జీవోలు ముందుకు వచ్చి బాధితులకు ఆహారం, తాగునీరు సరఫరా చేస్తున్నారని అభినందించారు.

***15 రోజుల్లో విద్యార్థులకు కొత్త సర్టిఫికెట్లు***

పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ వరద ఉధృతి ముందుగానే ఊహించి లోతట్టు ప్రాంతాల వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్లు తడిచి పాడైన విద్యార్థులకు 15 రోజుల్లో సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కొంతమంది ఇంటి పత్రాలు పాడయ్యాయని తెలుపగా వాటి నకళ్లు తీసుకోవడానికి రిజి స్ట్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో బాధితులకు ప్రతి ఇంటికి 25 కిలోల బియ్యం, పంచదార, కందిపప్పు అందజేయడం జరు గుతుందని వివరించారు. మంత్రి వెంట స్థానిక నాయకులు ఉన్నారు



# వరద ప్రాంతాల్లో మంత్రి డోలా పర్యటన

- ట్రాక్టరుపై సహాయక చర్యలు పర్యవేక్షిస్తూ బాధితులకు భరోసా
- స్వయంగా ఆటోలో వెళ్లి గండిపడిన బుడమేరు కాలువ పరిశీలన
- యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని ఏ ఒక్కరు అధైర్యపడవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధైర్యం చెప్పారు. బుధవారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీల్లో మంత్రి పర్యటించారు. ట్రాక్టరుపై వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షిస్తూ బాధితులకు ఆహారం, నీళ్లు, పాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపించి ఓ అపార్ట్‌మెంట్‌లో చిక్కుకున్న ఇద్దరు చిన్నారులను మం త్రి రక్షించారు. ప్రజలకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఏ ఒక్కరి నుంచి ఆహా రం అందలేదనే ఫిర్యాదు రాకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి గండి పడిన బుడమేరు కాలువను పరిశీలించారు. కారు వెళ్లేందుకు వీలుగా లేకపోవ డంతో మంత్రి ఆటోలో వెళ్లి కాలువను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాదిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మూడురోజుల పాటు ప్రజావేదిక రద్దు

*మంగళగిరి(చైతన్యరథం): అకాల వర్షాలు, వరదల కారణంగా ఈ నెల 5, 6, 7 తేదీలు గురు, శుక్ర, శనివారాల్లో మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరగాల్సిన ప్రజావేదిక కార్యక్రమం రద్దు అయింది. అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు వరద సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నందున ఆ రోజుల్లో ఎటువంటి గ్రీవెన్స్ ఉండదు. ప్రతి శనివారం జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమం కూడా రద్దు అయింది. ప్రజలు, పార్టీ శ్రేణులు గమనించాలని కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ఒక ప్రకటనలో సూచించారు.*



# ముంపు ప్రాంతాల్లో మంత్రి సంధ్యారాణి పర్యటన



## ముంపు ప్రాంతాల్లో సరుకులు, ఆహారం పంపిణీపై మంత్రుల సమీక్ష

పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీపై మంత్రులు నారా లోకేష్, కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పీ నారాయణ, పయ్యావుల కేశవ్ విజయవాడ కలెక్టరేట్‌లో బుధవారం సమీక్ష నిర్వహించారు. వరద ముంపు పరిస్థితి, సహాయక చర్యలు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, ఆహార పంపిణీ తదితర ప్రధాన అంశాలపై అధికారులతో మంత్రులు సమీక్షించి, అందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేశారు.

*బాధితులకు ఆహారం, దుస్తులు పంపిణీ*



విజయవాడ(చైతన్యరథం): మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బుధవారం ఉదయం నుంచీ విజయవాడలోని ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, పునరావాస శిబిరాలలో బాధితులను పరామర్శించారు. వరద ప్రవాహంలోనే ముందుకు సాగుతూ బాధితులకు ఆహారం, వస్త్రాలు పంపిణీ చేశారు. వరద బాధితులకు ఆశ్రయం కల్పించిన కమ్యూనిటీ కేంద్రాలలో బాధితులకు దుస్తులు ( చీర, దుప్పటి, పంచి) అందజేశారు. ముంపునకు గురైన 300 మంది భవానిపురం ముస్లిం యువతకు పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు అందజేశారు. 18,19,20 డివిజన్‌లలో వరద బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆకలితో అలమటిస్తున్న పశువులకు దాణా ఏర్పాటు చేశారు.

# అన్ని విధాలా ఆదుకుంటాం

*- మంత్రి కందుల దుర్గేష్*



విజయవాడ(చైతన్యరథం): విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని, ముంపు బాధితులను ప్రభుత్వాన్ని విధాలు ఆదుకుంటుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం మంత్రి కందుల దుర్గేష్ విజయవాడ నగరంలో వరద ముంపుకు గురైన విద్యాధరపురం, కబేళా సెంటర్‌లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ఆ ప్రాంత వరద బాధితులకు ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వలన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురికావడం బాధాకరమైన విషయం అన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించి ప్రజలకు ధైర్యం చెబుతున్నారన్నారు. ప్రజలకు సహాయ పడేందుకు ఎన్డీఆర్ఎఫ్ బలగాలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి యుద్ధ ప్రాతిపదికన సహాయ, పునరావాస కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముంపు గురైన భవానిపురం ప్రాంతంలో ట్రాక్టర్ ట్రక్కులో నిలబడి ముంపు బాధితులకు మంత్రి కందుల దుర్గేష్ ఆహార పదార్థాలను, తాగునీటిని అందించారు. వరద ముంపు తగ్గిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం ఇంటింటికి వెళ్లి నష్టం అంచనా వేసి బాధితులను ఆదుకుంటుందని మంత్రి తెలిపారు.

## బాధితులెవరికీ మందుల కొరత రాకూడదు

**- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్**

విజయవాడ(చైతన్యరథం): విజయవాడ నగరంలో వివిధ కాలనీల్లో నీటి మట్టం తగ్గు ముఖం పడుతున్న దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో మందుల్ని, వైద్య సేవల్ని అందుబాటులోకి తెచ్చామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ తెలిపారు. విజయవాడ నగరంలో అత్యవసర మందుల కిట్ల సరఫరా, అలాగే 104 సంచార వైద్యశాలల్లో మందుల పంపిణీని బుధవారం ఆయన పరిశీలించారు. సితార సెంటర్, భవానీపురం స్వాతి థియేటర్ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ మందుల పంపిణీని స్వయంగా పరిశీలించారు. ఏయే మందులు ఎవరెవరికి అందజేస్తున్నదీ, ముఖ్యంగా అత్యవసరంగా ఏయే మందులు ఇస్తున్నదీ డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా బాధితుల్లో ఎవరికీ మందుల కొరత రాకూడదని కమిషనర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 32 డివిజన్లలో 64 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని, ఈ వైద్య శిబిరాలలో రోగులకు అవసరమయ్యే వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందుల్ని అందిస్తారన్నారు. అదే విధంగా అధికంగా నష్టానికి గురైన సమీపంలోని 5 గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేస్తూ, అనుబంధంగా సంచార వైద్య శిబిరాల్ని కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఈ శిబిరాలలో 200 రకాల మందులను సిద్ధంగా ఉంచామన్నారు. వైద్య సేవలు అందించడంలో తగిన సూచనలు, సలహాల కోసం ఉన్నతాధికారులతో 10 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నిరంతర పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూము కూడా ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర ఆరోగ్య సేవల్ని అందించేందుకు అనేక కార్యక్రమాల్ని వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిందన్నారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న అందరికీ 6 రకాల అత్యవసర మందుల కిట్లను, వాడే విధానాన్ని వివరించే కరపత్రాల్ని అందజేశామన్నారు.

# బాధిత కుటుంబాలన్నింటికీ ప్రభుత్వ సాయం

**- మంత్రి పార్థసారథి భరోసా**



విజయవాడ(చైతన్యరథం): ప్రతి వరద బాధితుడికి ఇంటి దగ్గరకే ఆహారం, మంచినీరు, మందులు అందించాలని అధికారులను రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. బుధవారం ఆయన విజయవాడలోని కృష్ణలంక, సింగ్ నగర్, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. వరద ప్రభావం తగ్గటంతో బాధితులకు ప్రభుత్వం నుంచి త్వరలోనే మెరుగైన సహాయం అందుతుందని, అధికారులు నష్టాన్ని అంచనా వేస్తారని మంత్రి తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు వల్ల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగకుండా నివారించ గలిగామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన చర్యలను తీసుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచి ఉందని అవసరమైన చోట నీటిని మోటార్లతో బయటకు బయటకు తోడిస్తామని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి పార్థసారథి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ బాధితుల వద్దకు వెళ్లి కూరగాయలు, పండ్లు, పాలు, మజ్జిగ, మంచి నీరు, ఆహార పదార్థాలను అందించారు. సింగ్ నగర్లో పరిస్థితులు క్రమేపి మెరుగుపడుతున్నాయని చెప్పారు. బాధితుల దగ్గరికే మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి సహాయం అందచేస్తారని మంత్రి భరోసా కల్పించారు. ఎవరూ అధైర్య పడొద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వరద సహాయం ప్రతి బాధితుడికి అందచస్తామని స్పష్టం చేశారు. బాధితులకు సహాయం అందించటంలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాలు, ప్రజా సంఘాలు బాగా పని చేస్తున్నాయని మంత్రి అన్నారు.

రామలింగేశ్వర నగర్, కృష్ణలంకలోని వరద బాధితుల శిబిరంలో ఏలూరు శాసన సభ్యుడు బి. రాధాకృష్ణ ఏర్పాటు చేసిన దుప్పట్లు, ఆహార పదార్థాను బాధితులకు మంత్రి అందచేశారు.

ఈ కార్యక్రమాల్లో శాసనమండలి సభ్యుడు పి.అశోక్ బాబు, సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణ, మాజీ శాసనసభ్యుడు గంటా మురళి, పార్టీ నేతలు బొప్పన భవకుమార్, రొండి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు అండగా మంత్రి మండిపల్లి

- **లక్ష ఆహార పొట్లాలు పంపించిన మంత్రి**
- **మరో 8 ట్రక్కుల్లో వాటర్ బాటిల్స్, యాపిల్స్, అరటిపళ్లు, బిస్కెట్లు, బ్రెడ్**









*విజయవాడ(చైతన్యరథం): విజయవాడలో వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ సంఖ్యలో ఆహార పొట్లాలు సిద్ధం చేయించారు. వరద ముంపు వల్ల నష్టపోయిన బాధితులకు మీకు అండగా మేమున్నాం అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, మంత్రి నారా లోకేష్ సూచనలతో బాధితులైన వారికి ఆహారం అందజేస్తున్న క్రమంలో మంత్రి రాంప్రసాద్ బుధవారం లక్ష ఆహార పొట్లాలు సిద్ధం చేయించి ముంపు ప్రాంతాలకు పంపించారు. జక్కంపూడికి 35,000, సింగ్‌నగర్ కి 50,000, విజయవాడ వెస్ట్ ప్రాంతానికి 15,000, గన్నవరం ప్రాంతానికి 5000 ఆహార పొట్లాలు పంపించారు. ముంపు ప్రాంతాలలో ఎక్కడా ఆహారం కొరత లేకుండా పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు స్వయంగా పౌష్టికాహారాన్ని తయారు చేయించి దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతే కాకుండా రెండు ట్రక్కుల నిండా లక్ష మంచి నీటి వాటర్ బాటిల్స్, రెండు ట్రక్కుల నిండా ప్యాకింగ్ చేసిన 2 లక్షల యాపిల్స్, రెండు ట్రక్కుల నిండా అరటిపళ్ళు, రెండు ట్రక్కుల నిండా బిస్కెట్లు, బ్రెడ్ వంటి పౌష్టికాహారాన్ని పంపించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆహారం తీసుకెళ్లే వాహనాలకు జెండా ఊపి మంత్రి ప్రారంభించారు.*

# వరద బాధితులను పట్టించుకోకుండా లండన్ పర్యటనా?

- ప్రజలు కష్టాలు పడుతుంటే ఎందుకు వెళుతున్నావు?
- సంపాదించుకున్న బ్లాక్‌మనీ అంతా వైట్ చేసుకునేందుకేనా?
- ఐదు చోట్ల అక్రమ ఆస్తులు ఉన్నట్లు సీబీఐ ఆనాడే గుర్తించింది
- అక్కడ దీవులు కొనుగోలు చేసినట్లు ప్రజలు చెబుతున్నారు
- ఏ కారణంతో వెళుతున్నారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి
- అమరావతి, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే గుణపాఠం తప్పదు
- బాధ్యత గల నేత చంద్రబాబు.. 74 ఏళ్ల వయసులోనూ శ్రమిస్తున్నారు
- ఐదు నిమిషాలు షో చేసి నీరో చక్రవర్తిలా జగన్‌రెడ్డి చిరునవ్వులు
- ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఎవరో ప్రజలే గమనిస్తున్నారు
- అమరావతి మునిగిందంటున్న వైసీపీ నేతలు దమ్ముంటే రావాలి
- అసత్య ప్రచారంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

మంగళగిరి (చైతన్యరథం): వరద బాధితుల కోసం 74 ఏళ్ల వయసులో జేసీబీ ఎక్కి ప్రజల కోసం చంద్రబాబు తపిస్తూ పనిచేస్తుంటే..ప్రజలు కష్టాల్లో ఉన్నా పట్టించుకోకుండా జగన్ రెడ్డి లండన్ ఎందుకు వెళుతున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రశ్నించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవా రం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. లండన్ వెళుతున్న దోచుకున్నది దాచుకోవ డానికా? అక్కడ ఆస్తులు పెంచుకోవడానికా? నీరో చక్రవర్తికి వారసుడిలా వరద ప్రాంతంలో ఐదు నిమిషాలు మొసలికన్నీరు కార్చి షో చేసి వెంటనే లండన్ వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇదివరకే లండన్‌లో జగన్‌కు ఆస్తులు ఉన్నట్లు సీబీఐ గుర్తించింది.. మరోవైపు అక్కడ దీవులను కొన్నాడని జనం అంటున్నారు. అది నిజమేనా? అని ప్రశ్నించారు. ఇంత కష్టాల్లో ఉంటే జగన్ లండన్ ఎందుకు వెళుతున్నాడని ప్రజలు మండిపడుతున్నారు. జగన్ లండన్ పర్యటన వెనుక ఉన్న అసలు నిజాలు తెలుసుకోవాలనుకుంటున్నారు. నిజంగా ప్రజల కష్టాల పట్ల చిత్తశుద్ధి ఉంటే వరద బాధితుల కోసం పనిచేయకుండా జగన్ లండన్ వెళ్లాల్సిన పని ఏమిటో ఆయనే సమాధానం చెప్పాలని నిలదీశారు.

***బాధ్యత గల నేత చంద్రబాబు***

మంత్రులను, నేతలను పరుగులు పెట్టిస్తూ ప్రజల కోసం చంద్రబాబు కునుకులేకుండా శ్రమిస్తున్నారు. కలెక్టరేట్ నుంచి పర్యవేక్షిస్తూ బస్సులో ఉంటూ నిరంతరం బాధితులను ఆదుకుంటున్నారు. నడిచి వెళ్లలేని చోట్ల జేసీబీ మీద ప్రయాణిస్తూ 74 ఏళ్ల వయసులోనూ రాష్ట్ర ప్రజల కోసం శ్రమిస్తున్నారు. ప్రజలకు తాగునీరు, ఆహారం, పాలు అందిస్తూ ఆదు కుంటున్నారు. ఇటువంటి పరిస్థితులో బాధ్యత గల వ్యక్తిగా ప్రవర్తించకపోగా ప్రభుత్వంపై బురదచల్లడం సిగ్గుచేటని మండిపడ్డారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందే బాధితుల కోసం ఎందుకు రాలేదు? ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరిస్తే కోర్టు మెట్లు ఎక్కిన జగన్ ఏ కారణాలతో పదే పదే లండన్ వెళుతున్నాడు? ఇక్కడ సంపాదించిన బ్లాక్‌మనీని వైట్ చేసుకునేందుకేనా? సమాధానం చెప్పాలని జగన్‌ను ప్రశ్నించారు.



అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక విమానాల్లో తిరిగి ప్రజల సొమ్మును దిగమింగావు. ప్రజలు వరద నీటిలో ఇబ్బందుల్లో ఉంటే నాడు ఏరియల్ సర్వేలతో హెలికాప్టర్లలో తిరిగిన జగన్‌రెడ్డి.. అసలు రాకుంటే ప్రజలు ఏమనుకుంటారోనని గత్యంతరం లేక ఒక అరగంట బాధితుల దగ్గరకు వచ్చి షో చేశాడు. జగన్ చరిత్రలో ఏనాడూ వరద బాధిత ప్రజల కోసం శ్రమించిన దాఖలా లు లేవు. ప్రజల కోసం కష్టపడే మా నాయకుల మీద పేటీఎం బ్యాచ్‌తో బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని హితవుపలికారు.

***బుడమేరుకు గండ్లు కొట్టిన చరిత్ర జగన్‌రెడ్డిదే***

మా నాయకుడు ఎప్పుడూ క్షేత్రస్థాయిలో తిరిగి ప్రజలకు, రైతులకు అండగా ఉన్నాడు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి ధైర్యం చెప్పారు. ప్రజలను ఆదుకునే అలవాటు వైసీపీ నేతలకు లేదు. చేతనైతే ప్రజలకు సాయం చేయాలి కానీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? నీరో చక్రవర్తికి వారసుడిలా ఎక్కడ గేట్లు ఉన్నాయో.. ఎక్కడ గేట్లు లేవో కూడా తెలియని అజ్ఞానంతో గత ఐదేళ్లు పరిపాలించాడు. బుడమేరును వెడల్పు చేసేందుకు మా ప్రభుత్వంలో టెండర్లు పిలిస్తే దాన్ని అడ్డుకుని పిల్ల కాలువ చేసి బుడమేరు కు గండ్లు పెట్టిన చరిత్ర జగన్‌రెడ్డిదని ధ్వజమెత్తారు. విజయవాడ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయంటే దానికి కారణం జగన్ అజ్ఞాన పాలనేనని మండిపడ్డారు. వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. అనుభవజ్ఞుడైన నాయు డు తమను నడిపిస్తున్నాడు. నేడు లక్షలాది మందికి ఆహారం అందిస్తున్నాం.మా చిత్తశుద్ధిని గమనించాలి. ఒక్కసారి అంటే ప్రజలు నమ్మి గతంలో వైసీపీ నేతలకు అధికారం ఇచ్చారు. వైసీపీ అరాచక పాలన చూసి వారిని శాశ్వతం గా తరిమికొట్టారు. చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తులు ప్రజలకు అండగా ఉండాలని కోరారు.

***అసత్య ప్రచారంపై చట్టపరమైన చర్యలు***

జగన్ రెడ్డి ధన దాహానికి హద్దు లేదు. ఇసుక, లిక్కర్ ప్రతిదానిలో మోసమే. తన లక్ష్యం ఒక్కటే తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంపాదించిన లక్షల కోట్లు, తాను ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు సంపాదించిన అక్రమ డబ్బును వైట్ చేసుకోవడానికే లండన్ వెళుతున్నాడు. ప్రజలు రోదిస్తున్నా నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తే నేడు చిక్కని చిరునవ్వులతో జగన్ రెడ్డి లండన్ వెళుతున్నాడు. గతంలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలు పోతే జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు నవ్వులతో సెల్ఫీలు తీసుకున్నారంటే వాళ్లను ఏమను కోవాలి.. వెకిలినవ్వుల జగన్ చేష్టలను ప్రజలు అర్థం చేసుకోవాలి. వీలైనంత వరకు ప్రజల ప్రాణాలను కాపాడేందుకే మా ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారు. అమరావతిలో ఒక్క చుక్క నీరు లేదు.. వైసీపీ నేతలకు దమ్ముంటే రండి వెళ్లి చూద్దామని సవాల్ విసిరారు. వారు చేస్తున్న అసత్య ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అధైర్య పడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంది

- ◆ ప్రతిఒక్కరికీ సాయమందించే బాధ్యత తీసుకుంటాం
- ◆ సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు వెంటే ఉంటాం
- ◆ వ్యవసాయశాఖ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు భరోసా
- ◆ రాణిగారితోట వరద బాధిత ప్రాంతాల్లో పర్యటన

విజయవాడ (చైతన్యరథం): వరద బాధిత కుటుంబాలకు సాయమందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని ఎన్టీఆర్ జిల్లా పూర్వ కలెక్టర్, వ్యవసాయశాఖ కమిషనర్ ఎస్.ఢిల్లీరావు ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాణిగారితోట లోని పలు ప్రాంతాలలో ఆయన బుధవారం పర్యటించి వరద బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సహాయం అందుతుందో లేదో అని బాధితులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సహకారంతో ఆయుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరంలో అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు.

పరిసర ప్రాంతాలలోని పలు వీధులను ఆసాంతం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం కూతవేటు దూరంలోనే కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు రేయింబవళ్లు వరద సహా యక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికీ ఆహారం, తాగు నీరు, అవసరమైన మందులను పంపిణీ చేసేందుకు ప్రతి ప్రాంతానికి ఒక ఉన్నతాధికారిని నియమించడంలో భాగంగా తాను ఈ ప్రాంతానికి వచ్చానన్నారు. ప్రతి వీధిని పరిశీలించి సహాయక కార్యక్రమాలలో ఏదైనా లోపాలు ఉంటే సంబంధిత అధికారులను సహాయ చర్య లు వేగవంతం చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి సందర్భాలలో మానవతాదృక్పథంతో సేవలందించాలని ఆదేశించారు. వరద తగ్గి సాధారణ పరిస్థితి నెలకొనేంత వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క బాధితుడిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వరద ఉధృతి తగ్గగానే ప్రతి వీధిని పరిశుభ్రం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసిందని వివరించారు. అంటురోగాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నగర పాలక సంస్థ వైద్యాధికారులకు సూచించారు.

## పరదాల జగన్‌రెడ్డికి ప్రజల కష్టాలెలా తెలుస్తాయ్ ?

- ❑ లక్షల కోట్లు దోచేసి రూ.కోటి మాత్రమే విరాళం బాధాకరం
- ❑ ఇబ్బందుల్లో ఉన్న ప్రజల వద్దకెళ్లి ప్రభుత్వంపై విమర్శలు సిగ్గుచేటు
- ❑ చంద్రబాబు ప్రజల మధ్యలో ఉంటే జీర్ణించుకోలేకపోతున్నారు
- ❑ కారు కూతలు కూస్తున్న కాకాణీ.. తిడితే చేసిన పాపాలు పోతాయా?
- ❑ ఎన్ని వేషాలు వేసినా దోచుకున్న ప్రజా సొత్తును మొత్తం కక్కిస్తాం
- ❑ మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): పరదాల చాటున పర్యటించిన జగన్‌రెడ్డికి ప్రజల కష్టాలెలా తెలుస్తాయ్? ఇబ్బందుల్లో ఉన్న ప్రజల వద్దకెళ్లి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరు బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన జగన్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. ఎప్పుడూ చూడని డిజాస్టర్ వచ్చింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు, అధికారులు, ఉద్యోగులు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తు న్నారు. వరదలు సంభవించిన మరుక్షణం నుంచే సహాయక చర్యల్లో నిమగ్నమవడం గతం లో ఎప్పుడూ చూడలేదు. సీఎం చంద్రబాబు పడవలు, జేసీబీలో తిరుగుతూ వరద బాధి తులతో మాట్లాడటంతో పాటు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. డ్రోన్ల ద్వారా ఆహా రం పంపిణీ చేయడం గతంలో ఎప్పుడైనా చూశామా? ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు ఏనాడైనా సీఎంగా జగన్‌రెడ్డి ప్రజల్లోకి వెళ్లాడా..జనం మధ్యలో తిరిగాడా అని ప్రశ్నించారు.

**లక్షల కోట్లు దోచి కోటి సాయమా?**

వరదలతో లక్షలాది మంది నిరాశ్రయులై కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి ఆ తర్వాత ముఖ్యమంత్రిగా లెక్కకు మించి సంపాదించాడు. ఈ రోజు దేశంలో అత్యంత ధనిక రాజకీయ నాయకులుగా రూ.5 లక్షల కోట్లతో శరద్ పవార్ కుటుంబం ఉంటే..రూ.3.5 లక్షల కోట్లతో మన జగన న్న రెండో స్థానంలో ఉన్నారు. ఈ రెండు కుటుంబాల ఆస్తులు కలిపితే అదానీ, అంబానీల కంటే టాప్ లిస్టులో ఉన్నాయి. జగన్ రెడ్డి రూ.43 వేల కోట్లు అక్రమంగా ఆర్జించాడని సీబీఐ ఎప్పుడో చార్జిషీటు ఫైల్ చేసింది. ఈ రోజు ఆ ఆస్తుల విలువ ఎంత? జనం సొమ్ము తో కోటీశ్వరుడిగా అవతారమెత్తిన ఆయన ఈ రోజు వారు కష్టాల్లో ఉంటే రూ.కోటి సా యంతో సరిపెట్టడం దురదృష్టకరమని మండిపడ్డారు. దోపిడీ చేసిన సొత్తులో ఒక్క శాతం మొత్తం ఇచ్చినా ప్రజల కష్టాలు కొంతమేరైనా తీరిపోతాయని వ్యాఖ్యానించారు. బుడమేరు వరదకు చంద్రబాబు కారణమని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కృష్ణానదిలో 11.50 లక్షల క్యూసెక్కులకు పైగా ప్రవాహంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతుంటే అక్కడికెళ్లి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు.

**కాకాణికి సిగ్గుందా?**

వరదలు వచ్చిన మూడో రోజుకు చంద్రబాబు జనంలోకి వచ్చారని అబద్ధాలు చెప్పడానికి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సిగ్గుందా? అని ధ్వజమెత్తారు. ఆగస్టు 31న వరద ప్రారంభమైతే సెప్టెంబరు 1న చంద్రబాబు ప్రజల మధ్యలో ఉన్నారు. రైలులో హైదరాబాద్ వెళుతూ వరదల్లో చిక్కుకుంటే..నేను సంపాదించిన సంచులను తుమ్మల నాగేశ్వరరావు దాటించాడని కాకాణి కూస్తున్నాడని మండిపడ్డారు. తోదేరు పక్కనే ఉండే మరుపూరులో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికారుల సంతకాలు లేకుండా బంధువుల పేర్లకు దారాధత్తం చేస్తుంటే ఊరుకోవాలా? భూఅక్రమాలపై విచారణలో భాగంగా పోలీసులు, రెవెన్యూ అధికా రులు ఒకరి ఇంటికి పోతే నగలు దొంగతనం చేశారని చెప్పడానికి నోరెలా వచ్చింది? అని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వ్యక్తి రెవెన్యూ, పోలీసు అధికారులను దొంగలను చేసి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. రోజుకు రెండుసార్లు నన్ను, రోజు మార్చి రోజు చంద్రబాబును తిడితే చేసిన పాపాలు పోతాయా అని ప్రశ్నించారు. ఏదీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.. ఎన్ని వేషాలు వేసినా దోచుకున్న ప్రజా సొత్తు ప్రతి రూపాయినీ కక్కిస్తా మని హెచ్చరించారు. వరదల్లో ప్రజలు కష్టాల్లో ఉన్నారనే విషయమైనా గ్రహించి రాజకీయా లను పక్కనపెట్టాలని హితవుపలికారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎవరికి తోచిన రీతిలో వారు స్పందించాలని పిలుపునిచ్చారు. అందరూ ఉదారంగా స్పందించి ప్రభుత్వానికి విరాళాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.




## వరద ప్రాంతం నుంచి
## ఉచిత బస్సు సర్వీసులు

విజయవాడ (చైతన్య రథం): ఇప్పుడిప్పుడే వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతమైన అజిత్‌సింగ్ నగర్ నుంచి ఉచిత బస్సు సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అజిత్ సింగ్ నగర్ నుంచి విజయవాడలోని పలు ప్రాంతాలకు చేరుకునేలా ఆరు బస్సులను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఏపీఎస్ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణలో సజావుగా బస్సు సర్వీసులు నడుస్తున్నాయి. ఆహారం సరఫరా, వైద్య సేవలు, మంచినీటి సరఫరా, మందులు అందించడం.. తదితర అంశాలపై ఎప్పటికప్పుడు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా బాధితుల సంక్షేమానికి సంబంధించి ప్రతి చిన్న విషయాన్ని అర్థం చేసుకుంటూ, అవసరాలను తెలుసుకుంటూ యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ముంపు ప్రభావంవల్ల ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడకూడదనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగానే తాజాగా ప్రభుత్వం ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది.




# ఎవరికి తెలీదు.. నీ డైవర్షన్ పాలిట్రిక్స్?

**ప్రస్తుత వరద నేపథ్యంలో జగన్ పాపాలు చర్చకు వస్తుండటంతో.. డైవర్షన్ పాలిట్రిక్స్‌కు తెరలేపింది వైసీపీ. వరద బాధితుల రక్షణకు రోజుకు 22 గంటలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నాలు అందులో భాగమే. చంద్రబాబు తన ఇంటిని కాపాడుకోడానికి వరదను నగరానికి మళ్లించారన్న తప్పుడు కథనాలను విషపుత్రిక సాక్షిలో పేర్చడం సహించరాని దుర్మార్గం. బుడమేరు రూపురేఖలు కూడా తెలియని అజ్ఞాని.. మిడిమిడి జ్ఞానంతో హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం విస్తుపోయే అంశమే. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చేందుకు జగన్ డైవర్షన్ పాలిట్రిక్స్‌కు తెరలేపుతూనే.. ఏమీ తెలియని నంగనాచిలా తాడేపల్లి ప్యాలెస్‌నుంచి ప్రజా ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నాడు.**

హంతకులే పగలమారి ఏడుపులు ఏడ్చి..శిక్షల నుంచి తప్పించుకునే నిగ్గుమాలిన దౌర్భాగ్యపు రాజకీయం జగన్ సొంతం. జగన్ అనుసరించే ఒరవడినే యావత్ వైసీపీ వారసత్వం చేసుకుంది. వాస్తవాలను సమాధి చేయడానికి అసత్య, అవాస్తవాలను ప్రచారంలోకి తేవడం జగన్ మార్క్ రాజకీయం. తప్పులు బయట్పడే సందర్భం వచ్చిన ప్రతిసారీ.. రాష్ట్రాన్ని ఏమార్చి అలజడి సృష్టించే సంఘటనలకు పురుడు పోయడం వైసీపీకి అలవాటు. ప్రస్తుతం విజయవాడ.. చరిత్ర ఎరుగని విపత్తు ఎదుర్కొంటోంది. గత 4 రోజులుగా దాదాపు మూడులక్షల జనం జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. కృష్ణమ్మ ఉగ్రరూపానికి.. వైసీపీ బుడమేరు పాపం తోడవ్వడంతో.. బెజవాడను వరద ముంచెత్తింది. కొల్లేరు సరస్సుకు పరిగెత్తే బుడమేరు సామర్థ్యం 11వేల క్యూసెక్కులు. ఎడతెరిపిలేని వానలతో బుడమేరుకు 80వేల క్యూసెక్కుల వరద రావడం.. అప్పటికే బుడమేరును తవ్వేసుకున్న వైసీపీ రాక్షసుల పాపం కలగలిసి.. నగరం ఉత్పాతాన్ని ఎదుర్కొంటోంది. మట్టి తినడానికి అలవాటుపడిన జగన్ సర్కారు.. బుడమేరు కట్టలను అడ్డగోలుగా తెగ్గోసి సొమ్ము చేసుకున్న దుర్మార్గానికి పర్యావసానమే విజయవాడకు ప్రస్తుత దుస్థితి. పైగా.. అధికార తెంపరితనంతో బుడమేరును అడ్డగోలుగా ఆక్రమించి గర్భంలో భారీ భవంతులు నిర్మించి.. బుడమేరును సొంత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్న వైసీపీ పాపమే బెజవాడ ప్రజలను వెంటాడుతోంది. పైనుండి వచ్చే వరద కిందికి దిగే మార్గం లేకపోవడమే.. నగరం ఎదుర్కొంటోన్న ఉత్పాతానికి ప్రధాన కారణమన్నది నిపుణులు చెప్తోన్న మాట.

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బుడమేరును పోలవరం కుడి కాల్వకు కలిపి, ఆ నీటిని కృష్ణా నదికి తరలించే ప్రయత్నం చేసి వదిలేశారు. 2014లో గద్దెనెక్కిన చంద్రబాబు.. బుడమేరు మెలికలను తొలగించి, పోలవరం కుడి కాల్వకు అనుసంధానించే ప్రణాళికతో 80శాతం పనులు పూర్తిచేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. మిగిలిన పనులవైపు కన్నెత్తి చూడలేదు. ఆ తప్పిదమే నేడు బెజవాడ ప్రజలను భయం గుప్పిటకు చేర్చింది. ప్రస్తుత వరద నేపథ్యంలో జగన్ పాపాలు చర్చకు వస్తుండటంతో.. డైవర్షన్ పాలిట్రిక్స్‌కు తెరలేపింది వైసీపీ. వరద బాధితుల రక్షణకు రోజుకు 22 గంటలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నాలు అందులో భాగమే. చంద్రబాబు తన ఇంటిని కాపాడుకోడానికి వరదను నగరానికి మళ్లించారన్న తప్పుడు కథనాలను విషపుత్రిక సాక్షిలో పేర్చడం సహించరాని దుర్మార్గం. బుడమేరు రూపురేఖలు కూడా తెలియని అజ్ఞాని.. మిడిమిడి జ్ఞానంతో హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం విస్తుపోయే అంశమే. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చేందుకు జగన్ డైవర్షన్ పాలిట్రిక్స్‌కు తెరలేపుతూనే.. ఏమీ తెలియని నంగనాచిలా తాడేపల్లి ప్యాలెస్‌నుంచి ప్రజా ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నాడు. వరద తగ్గిన ప్రాంతంలో మొక్కుబడి పర్యటన చేసి, ప్రజా రక్షణకు అహోరాత్రులు శ్రమిస్తోన్న ప్రభుత్వంపై నిందారోపణలకు దిగడం జగన్ చేతగానితనానికి నిదర్శనం.

తాజాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో ముంబైకు చెందిన సినీనటి కాదంబరి జెత్వానిపై కుట్రపూరిత కేసు బనాయించి, ఆమె కుటుంబాన్ని అక్రమంగా జైల్లో నిర్బంధించి, అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన ఉదంతం యావత్ రాష్ట్రాన్ని విస్మయానికి గురి చేసింది. జెత్వానికి అండగా నిలబడతామని కూటమి ప్రభుత్వం భరోసా ఇవ్వడంతో.. గుట్టు రట్టవుతుందన్న భయంతో గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ ఉదంతాన్ని ప్రచారంలోకి తెచ్చారు. మహిళల హాస్టల్ వాష్‌రూమ్‌లలో హిడెన్ కెమెరాలు ఉన్నాయంటూ గందరగోళం సృష్టించి.. జెత్వానీ అంశాన్ని మరుగునపెట్టే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపాడు జగన్.

ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి మళ్లించడానికి వైసీపీ వీరవిధేయులు పన్నిన డైవర్షన్ రాజకీయ కుట్రేనన్న రహస్యం చివరకు బట్టబయలైంది. ప్రభుత్వం నిర్వహించిన లోతైన దర్యాప్తులో ఎక్కడా హిడెన్ కెమెరాలు ఉన్న ఆనవాళ్లే లేవు. గుడ్లవల్లేరు ఘటన వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే తప్ప వాస్తవం కాదని అధికారులే నిర్ధారించడం విస్మయాంశమే.

### అధికారదాహం.. నారాసుర రక్తచరిత్ర:

జగన్ సొంత చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ఉచ్చనీచాలు లేని సాక్షి పత్రికతో వివేకా హత్య కేసును చంద్రబాబుపై నెట్టేందుకు 'నారాసుర రక్తచరిత్ర' అంటూ దుష్ప్రచారానికి తెరలేపారు. ఒక్కొక్కటిగా వెలుగు చూసిన నిజాలతో.. వేళ్లన్నీ జగన్‌నే చూపిస్తున్నాయి. అప్పట్లో అధికార దాహంతో హత్య కేసును చంద్రబాబుపైకి నెట్టి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు తెరలేపారన్న వాస్తవం కొద్దికాలంలోనే బయటపడింది.



### అధికార దాహం.. కోడికత్తి దాడి:

అధికార దాహంతో జగన్ నిర్వహించిన అప్పటి పాదయాత్రకు ఆనాటి సీఎం చంద్రబాబు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. కానీ చంద్రబాబుపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చెరిపేయడానికి, సానుభూతిని ఓటుగా మలచుకోవడానికి జగన్ ఆడిన హైవోల్టేజ్ డ్రామా కోడికత్తి దాడి. జగన్ వీరాభిమాని శ్రీనుతో ముందస్తు ప్లాన్ ప్రకారం కోడి కత్తితో దాడి చేయించుకుని, ఏపీని వదిలి హైదరాబాద్ ఆసుపత్రిలో చేరిన జగన్ హైడ్రామాను రక్తికట్టించాడు. చంద్రబాబుకున్న ప్రజాదరణను చెడగొట్టేందుకు జగన్ ఆడిన డైవర్షన్ డ్రామా కోడికత్తి అని తరువాత తేలింది.

### ఓటమిని జీర్ణించుకోలేకే వరుస అల్లర్లు

2019 నుండి 2024 వరకు అధికార మత్తులో రాష్ట్రాన్ని గాలికొదిలేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజల ఛీత్కారానికి గురయ్యాడు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశ చరిత్రలోలేని విధంగా ఘోర పరాజయాన్ని మూటకట్టుకున్నాడు. వైనాట్ 175 అని గొంతు చించుకున్న జగన్‌కు కేవలం 11 స్థానాలు దక్కడం గగనమైంది. అయితే.. ఓటమిని జీర్ణించుకోలేని జగన్.. ప్రభుత్వంపై బురదజల్లి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జగన్ భక్త అధికారులతో రాష్ట్రంలో అల్లర్లకు తెరలేపాడు. టీడీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు, హత్యలకు పాల్పడ్డారు. వైసీపీ ఓటమి అంశం చర్చకు రాకుండా చేసేందుకు జగన్ అనుసరించిన డైవర్షన్ పాలిటిక్స్ కుట్రే.. రాష్ట్రంలో వైసీపీ సృష్టించిన అల్లర్లు.

### రాజధాని కట్టలేకే.. మూడు రాజధానుల బిల్లు

పాలనపై తన అజ్ఞానాన్ని గద్దెనెక్కి ప్రజావేదిక కూల్చివేతతోనే బయటపెట్టుకున్నాడు జగన్. అలా మొదలైన విధ్వంస పాలన రాష్ట్ర రాజధానిని కూల్చేస్థాయికి చేరింది. రాజధానిని నిర్మించే సత్తా లేక, విపక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక, ప్రజా వ్యతిరేఖతను కప్పిపుచ్చేందుకు మూడు రాజధానుల బిల్లు తెచ్చాడు జగన్. మూడు ప్రాంతాలను విభజించి పాలించే దుర్మార్గపు కుట్రకు తెరలేపాడు. ఐదేళ్ల పాలనలో మూడు రాజధానులు కాదు కదా... ఉన్న రాజధానికి మూడు ఇటుకలు కూడా పేర్చలేని అసమర్థ సీఎంగా ప్రజల ఛీత్కారానికి గురయ్యాడు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చడం కోసమే మూడు రాజధానులను తెరపైకి తెచ్చాడన్న డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు అర్థంకానిదేం కాదు.

### వినుకొండలో అసత్య ప్రచారం

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమిపాలైన వైసీపీని సానుభూతి జాకీలు పెట్టి లేపాలని జగన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. దీనికి వినుకొండలో వైసీపీ కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు నానా హడావుడి చేశాడు. తాడేపల్లి నుంచి ముందస్తు ప్రణాళికతో వినుకొండ వరకు వైసీపీ క్యాడర్‌ను పోగేసి రోడ్డు షో చేశాడు. బాధితుడి కుటుంబాన్ని గాలికొదిలేసి.. డ్రామాను రక్తికట్టించాడు. చావుకు, పెళ్లికి ఒక్కటే మంత్రమన్నట్టు.. బాధిత కుటుంబాన్ని పరామర్శించడం మానేసి.. అధికారంలో తాను ఉండివుంటే.. అంటూ పిచ్చి స్క్రిప్ట్ అప్పగించి అభాసుపాలయ్యాడు. సానుభూతి కోసం వెళ్లిన జగన్... డైవర్షన్ పాలిట్రిక్స్ వేయబోయి బొక్కబోర్లా పడ్డాడు.

### యువగళంతో వైసీపీకి భారీ డ్యామేజ్.. చంద్రబాబు అరెస్ట్

జగన్ రౌడీ పాలనపై తెదేపా యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ తెచ్చిన జీఓ నెంబర్-1. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్.. తన పాదయాత్రను కుప్పంలోని శ్రీవరదరాజులస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించారు. ఏదోవిధంగా పాదయాత్రను అడ్డుకోవాలన్న పాలకుడు జగన్ ప్రయత్నాలు చివరకు విఫలమయ్యాయి. యువగళం జనగళమవ్వడంతో.. యువతలో వైసీపీ పాలనపై వ్యతిరేకత తారాస్థాయికి చేరింది. యువగళానికి బ్రేకు వేయడానికి జగన్ అనుసరించిన డైవర్షన్ పాలిటిక్సే.. విజనరీ లీడర్ చంద్రబాబు అరెస్ట్. అర్థంపర్థం లేని కేసు బనాయించి, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే జగన్ భక్త ఐపీఎస్‌లను ఉసిగొల్పి చంద్రబాబును దుర్మార్గంగా అరెస్టు చేయించాడు. ఆ సమయంలో యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర తాత్కాలిక విరామం తీసుకుందే తప్ప.. లక్ష్యాన్ని విడిచిపెట్టలేదు. చంద్రబాబు విడుదల అనంతరం యువనేత యువగళం పాదయాత్రను పూర్తిచేశారు. డైవర్షన్ పాలిట్రిక్స్‌నే నమ్ముకున్న జగన్ కుట్రలు చివరకు జగన్‌నే ముంచేశాయి. రాజకీయ పరాభవంకంటే అధమస్థాయిలో.. పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కనంత దారుణంగా జగన్ ఓటమి పాలయ్యాడు. చెరపకురా.. చెడేవు! అని పెద్దలు అనేది అందుకే. అయినా.. అజ్ఞాని జగన్‌కు ఇంకా తత్వం బోధపడకపోవడం విచారకరం!

**-సిరి కొడాలి, పొలిటికల్ అనలిస్ట్**

# వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు



విజయవాడ చిట్టినగర్ బుడమేరు ముంపు ప్రాంతాల్లో బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు.. వరద సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డితో కలిసి బాధితులకు స్వయంగా ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఆటోలో ముంపు ప్రాంతాల శివారు వరకూ వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి అచ్చెన్న.. సీఎం చంద్రబాబు ఆదేశించిన విధంగా ప్రతి ఇంటికి ఆహార పదార్థాలు డోర్ టు డోర్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బాధితులను కలిసి వారికి ధైర్యం చెప్పడమే లక్ష్యంగా ట్రాక్టర్, ఆటో, ద్విచక్ర వాహనాలు, నడకమార్గంలో ఎలా వీలైతే అలా బాధితుల నివాసాలకు నేరుగా వెళ్లిన మంత్రి అచ్చెన్న.. ప్రతి ఇంటికి ప్రభుత్వ సాయం అందుతుందో లేదో ప్రత్యక్షంగా పరిశీలించారు. చివరి మైలు వరకూ వెళ్లిన మంత్రి.. ప్రభుత్వ సహాయక చర్యలపై బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



బాపట్ల జిల్లా రేపల్లెలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని ముంపు గ్రామాల్లో ఒకటైన బొబ్బరలంకవాసులు సుమారు 50 కుటుంబాలు ఉంటున్న పునరావాస కేంద్రానికి వెళ్లి మంత్రులు అక్కడి పరిస్థితిని సమీక్షించారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలపై మంత్రులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతీ ఒక్క వరద బాధితునికి అండగా ఉంటుందని హామీ ఇచ్చి.. పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని వారికి ధైర్యం చెప్పారు.

## అమ్మలా..



విజయవాడలో ముంపు ప్రాంతం నుండి చిన్నారులు, మహిళలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న ఎస్డిఆర్ఎఫ్ బృందం.

## ఆపరేషన్ క్లీన్



రంగంలోకి దిగిన అగ్నిమాపక శకటాలు ముంపు ప్రాంతాల్లో ఇళ్లలో పేరుకున్న బురదను శుభ్రం చేసే పనులు మొదలెట్టాయి..





ఇందిరాగాంధీ స్టేడియం నుండి పాలు, బిస్కెట్స్, వాటర్ పంపిణీకి ఏర్పాట్లను మంత్రి కొల్లు రవీంద్ర పర్యవేక్షించారు. ఉదయం 6 గంటలకే క్షేత్రస్థాయిలో పనుల పరిశీలనకు వచ్చిన మంత్రి కొల్లు.. పాలు, మంచినీటి సరఫరా మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా అధికారులతో కలిసి డివిజన్ల వారీగా జక్కంపూడి కాలనీ, సింగ్‌నగర్, రాజరాజేశ్వరి పేట, రామలింగేశ్వరనగర్ ప్రాంతాలకు ఆహార పదార్థాల ట్రాక్టర్లను తరలించారు. ప్రాంతాలవారీగా అధికారుల్ని, వాహనాలను విభజించి తరలింపును పర్యవేక్షించారు.





రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని శ్రీనగర్, పులిపాక వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. మంత్రివెంట పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఉన్నారు. ముంపు బాధితులకు అందుతున్న సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి పార్థసారథి.. ఆహారం, మంచి నీరు, మందులు తదితరాలను ప్రభుత్వం అందిస్తోందని.. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టరేట్లోనే మకాంవేసి ఎప్పటికప్పుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సహాయక చర్యలపై మార్గనిర్దేశనం చేస్తున్నారని తెలిపారు. బాధితులకు సహాయం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని వరద బాధితులకు మంత్రి కొలుసు వివరించారు.




# ఫుడ్ స్టాక్‌పాయింట్‌గా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం







విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి వరద ప్రభావిత ప్రాంతాల బాధితులకు ఆహార పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆహార పదార్థాలకు మున్సిపల్ స్టేడియంను స్టాక్ పాయింట్‌గా విడుతున్నారు. అక్కడి నుంచి వాహనాల్లోకి ఎక్కించి ముంపు ప్రాంతాలకు పంపిస్తున్నారు. చిట్ట చివరి ప్రాంతంలోని చివరి వ్యక్తి వరకు ఆహారం అందించేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులు పనిచేస్తున్నారు.

బాధిత కుటుంబంలోని ప్రతీ ఒక్కరికి ఆహారం అందేలా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి డివిజన్‌లో, ప్రతి వీధిలో, చిట్ట చివరి ఇంటి వరకు ఆహారం అందేలా స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన శాప్ ఎండి పి.ఎస్ గిరీషా పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం 10 లక్షల ఆహార ప్యాకెట్లు , నాలుగున్నర లక్ష లకుపైగా పాల ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ బాటిల్స్, 25 వేలకు పైగా బిస్కెట్ల ప్యాకెట్లతో పాటు అరటి, బత్తాయి వంటి పండ్లు పంపిణీ చేశారు.

నగర పరిధిలోని ముంపు ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి ఆహారం అందేలా విజయవాడ నగరపాలక సిబ్బంది, వార్డు కార్యదర్శుల ద్వారా పంపిస్తున్నారు. ఆహార పంపిణీకి వెళ్లే వ్యాన్లలో ఆక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.














చైతన్యరథం

# విపత్తులో ప్రజలు.. లండన్ విహారయాత్రలో జగన్‌రెడ్డి

- వరద బాధితులకు మించి మీకు ప్రధానమైన పని లండన్‌లో ఏముంది?
- తరచూ లండన్ వెళ్తుండడం దేనికి సంకేతం?
- రాష్ట్ర ప్రజానీకం పట్ల కనీస బాధ్యత లేదా?
- మండిపడ్డ గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ

గల్ఫ్ (చైతన్యరథం): వరద బీభత్సంతో సర్వం కోల్పోయిన ప్రజలను గాలికొదిలేసి విలాసాల కోసం జగన్‌రెడ్డి విదేశాలకు పయనమవడం సిగ్గుచేటు అని ఎన్ఆర్ఐ గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. సీట్లు రాకపోయినా ప్రతిపక్ష హోదా కోసం సిగ్గు లేకుండా కోర్టు మెట్లు ఎక్కిన నీకు రాష్ట్రం ప్రజానీకం పట్ల కనీస బాధ్యత లేదా? అని నిలదీశారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని కొల్లగొట్టి సంపాదించిన లక్షల కోట్ల అవినీతి సొమ్మును వైట్ చేసుకునేందుకే జగన్ రెడ్డి లండన్ వెళుతున్నాడని, వరద బాధితులకు మించి మీకు ప్రధానమైన పని లండన్‌లో ఏముంది? జగన్ తన వ్యక్తిగత పర్యటనలకు తరచూ లండన్ వెళుతుండడం దేనికి సంకేతం? అని రాధాకృష్ణ ప్రశ్నించారు. బుధవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనలో జగన్ తీరను తప్పుబట్టారు. జనం సమస్యలు పట్టించుకోకుండా... జగన్ సినిమాలు చూస్తూ, పర్యటనల పేరుతో ఎంజాయ్ చేస్తున్నారని, ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ఓ ముఖ్యమంత్రి ఇంత బాధ్యతగా వ్యవహరిస్తుంటే దానినీ వైసీపీ తప్పు పట్టడం నీచ రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. గతంలో జగన్ విస్టా జెట్ కంపెనీకి చెందిన బొంబార్డియర్ 7500 అనే అత్యంత విలాసవంతమైన విమానంలో లండన్ వెళ్లారు. దాని ఖర్చు గంటకు రూ.15లక్షలు. అంటే రోజుకు రూ.3 కోట్ల 60లక్షలు ఖర్చుపెట్టే వ్యక్తి పేదవాడా? పెత్తందారా? 2011లో అక్రమాస్తుల కేసుల విచారణలో భాగంగా జగన్‌రెడ్డికి లండన్ లో 5 చోట్ల ఆస్తులు ఉన్నట్లు సీబీఐ నిర్ధారించింది. జగన్‌రెడ్డి తన అవినీతి సొమ్ముతో లండన్‌లో దీవులు కొనుగోలు చేశాడని, ప్రముఖ కంపెనీల్లో వాటాలున్నాయని ఆరోపణలు కూడా వచ్చాయి. హైదరాబాదో , కోడాడో వెళ్లినంత తేలిగ్గా జగన్‌రెడ్డి లండన్ వెళ్లొస్తున్నాడంటే ఖచ్చితంగా దొంగ డబ్బు వైట్ చేసుకోడానికే విదేశీ పర్యటనలకు వెళ్తున్నారని అన్నారు.

**విపత్తులోనూ విష రాజకీయమేనా?**

'ఇంతటి విపత్తు తలెత్తినప్పుడు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన జగన్ రెడ్డి చంద్రబాబుపై విషం చిమ్ముతున్నాడు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడ వరదలు వచ్చినా నేలపై కాకుండా ఏరియల్ సర్వేలు చేసి చేతులు దులుపుకున్న జగన్‌రెడ్డి.... వయసు కూడా పట్టించుకోకుండా ముంపు ప్రాంతాల్లోనే పగలూ రాత్రి పర్యటిస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడమా? దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి మొత్తం రాష్ట్ర యంత్రాంగాన్నే విజయవాడలో మోహరించారు. సహాయక చర్యల్లో అందరూ నిమగ్నమయ్యారు. ఇవేవీ జగన్ రెడ్డి, వైసీపీ నేతల కళ్లకు కనిపించడంలేదా? విజయవాడలో విపత్తుకు గడిచిన ఐదేళ్లలో జగన్ అండ్ కో చేసిన అరాచకాలే కారణం. బుడమేరుకు లాకులు పెట్టకుండా కబ్జా చేసిపడేసింది వాస్తవం కాదా? విశాలంగా ఉండే బుడమేరును కబ్జాలు చేసి పిల్ల కాలువలా మార్చేసింది వైసీపీ వాళ్లేనని... కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవకపోగా బుడమేరులో గేట్లు ఎత్తేశారన్న జగన్‌రెడ్డిని ఏమనాలి? నేను లండన్ లో దొంగ బడ్డు వైట్ చేసుకుంటాను...మీరు ఇక్కడ ప్రభుత్వంపై మొరగమని వైసీపీ కుక్కలకు డ్యూటీ వేసి జగన్ రెడ్డి విదేశాలకు పయనమయ్యాడు. అని రావి రాధాకృష్ణ నిప్పులు చెరిగారు.



# వరద బాధితులకు బాసటగా టీడీపీ మహిళా నేత సాయి కల్యాణి



విజయవాడ (చైతన్యరథం): ఎడతెరపి లేకుండా మూడు నాలుగు రోజులపాటు కురిసిన వర్షం విజయవాడ నగరంతో పాటుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో పలు ప్రాంతాలు ముంచెత్తింది. అదేసమయంలో ఎగువన కురిసిన భారీవర్షాలతో ఒకవైపు కృష్ణమ్మ, మరోవైపు బుడమేరు ఉగ్రరూపం దాల్చడంతో విజయవాడతో పాటుగా గన్నవరం నియోజకవర్గంలో పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. లక్షలాది మంది వరద నీటిలో రోజుల తరబడి చిక్కుకొని తినడానికి తిండిలేక, తాగడానికి నీరు లేక అల్లాడుతున్నారు. ఈనేపథ్యంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి ఆధ్వర్యంలో బాపులపాడు మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బుధవారం రోజున వరద బాధితులకు 600 ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ, స్వయంగా సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో పగలురాత్రి తేడా లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల సహకారంతో బాధితులందరికీ ఆహారాన్ని, సహాయ సహకారాలు అందిస్తున్నారని సాయి కల్యాణి తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో రోజుకి కొన్ని లక్షల ఆహార పొట్లాలను వరద బాధితులకు అందిస్తూ అదుకుంటున్నారని ఆమె కొనియాడారు. గత జగన్ రెడ్డి హయాంలో గండ్లు పూడికతీత తీయకపోవడం వలనే నేడు వరద నీరు ఇళ్లలోకి, పొలాల్లోకి చేరాయని, ఇది కప్పిపుచ్చుకునేందుకు బాధితులకు అండగా నిలుస్తున్న సీఎం చంద్రబాబుపై, అమరావతిపై విషప్రచారానికి జగన్ రెడ్డి తెరలేపారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. గత నాలుగు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతునందున స్వయంగా సహాయ కార్యక్రమాలలో పాల్గొనలేకపోయానని సాయి కల్యాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ రెడ్డి వీరాంజనేయులు, యూనిట్ ఇంఛార్జి చలసాని శ్రీనివాసరావు, కృష్ణా జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్, తెలుగు యువత నాయకులు అన్నే చైతన్య, దశరథ ప్రసాద్ ఫెర్టిలైజర్స్ గ్రూపు సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘోరమైన విపత్తు.. సహకారం అందించండి

- ప్రజలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విజయవాడలోని ఏడవ డివిజన్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ ముంపు బాధితులకు ఆహారం అందజేస్తూ, జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటించారు. బుధవారం ముఖ్యంగా అల్లూరి పరమాత్మ వీధి బందుల దొడ్డి సెంటర్, చంద్ర నాగేశ్వరరావు నగర్ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బాధితులకు భరోసా కల్పిస్తూ కనక దుర్గాదేవి ఆలయం మాజీ చైర్మన్ ఐఏఎస్ సూర్యకుమారి ఏడవ డివిజన్ నాయకులు పదమటి సతీష్ బెల్లం కొండ రమణ, సాయి సాత్విక్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి శ్రీనివాసులు కలిసి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఘోరమైన విపత్తును ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారి కష్టం చెప్పటానికి మాటలు రావడం లేదని కలిసికట్టుగా ఎదుర్కొందామని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు.

# ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం ఆదుకుంటుంది

- ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ భరోసా
- దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

పెనుగంచిప్రోలు (చైతన్యరథం): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ బుధవారం పరిశీలించారు. పెనుగంచిప్రోలు - ముచింతల వెళ్లే రహదారి పొడవునా విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అక్కడున్న పరిస్థితులను పరిశీలించిన రఘురామ్ వెంటనే స్థానిక ఏఈ,డీఈ లతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన



విద్యుత్ పునరుద్ధరించాలని కోరారు. ముచింతల వెళ్లే రహదారి భారీ వర్షాల కారణంగా కోతకు గురికావడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్అండ్‌బీ జేఈవో తో ఫోన్లో మాట్లాడిన రఘురామ్ రోడ్డుకు పడిన గండిని పూడ్చి రాకపోకలను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అధికారులు పంట నష్టం అంచనాలు సిద్ధం చేయాలని కోరారు. మున్నేరుకు వచ్చిన భారీ వరద కారణంగా పెనుగంచిప్రోలు - వేమవరం వెళ్లే రహదారి పూర్తిగా వరద ముప్పుకు గురై దెబ్బతిందని, రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. వత్సవాయి మండలం వేమవరం నుండి పెనుగంచిప్రోలు ఆరు ఏడు కిలోమీటర్లు, అనిగండ్లపాడు వరకు ఏడు కిలోమీటర్లు పంట పొలాలు ఇసుక మేట వేయడం బాధాకరమన్నారు. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో దెబ్బతిన్న పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని వీఆర్వో, అగ్రికల్చర్ అధికారులని రఘురామ్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు గింజుపల్లి రమేశ్, టీడీపీ సీనియర్ నాయకుడు వేగినాటి గోపాలకృష్ణమూర్తి, పెనుగంచిప్రోలు సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు తిరుపతమ్మ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నూతలపాటి చెన్న కేశవరావు, కర్ల వెంకట నారాయణ, కొండ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వంతో బాధితులను ఆదుకోవాలి

- లక్ష మంచినీటి బాటిళ్లు అందజేసిన మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్ర ప్రజలకు కష్టం వచ్చిన ప్రతిసారి చేయూత అందించడంలో ముందుండే మోహనకృష్ణ... తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక లక్ష మంచినీటి బాటిళ్లను వరద బాధితులకు అందజేశారు. కృష్ణమ్మ ఉగ్ర వరదలో చిక్కుకుని గత నాలుగు రోజులుగా ఇబ్బందిపడుతున్న బాధితులను రక్షించేందుకు ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతోందని... వరద బాధితులు అధైర్యపడొద్దని, అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని మోహనకృష్ణ భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా కేబినెట్ మంత్రులంతా వరద బాధితులని ఆదుకునేందుకు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని చివరి బాధితుడికి సాయం అందించేదమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విజయవాడ ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితులు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని, ఇటువంటి సమయంలో ప్రతిఒక్కరూ మానవత్వంతో బాధితులకు అండగా నిలవాలని మోహనకృష్ణ పిలుపునిచ్చారు.






చైతన్యరథం

# వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే వరద ముప్పు

◆ డ్రైయిన్ల మరమ్మతులు చేపట్టడంలో జగన్ విఫలం

◆ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

◆ వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



దెందులూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల నిర్లక్ష్యానికి నేడు ప్రజలు మూల్యం చెల్లించుకునే పరిస్థితి దాపరిచిందని టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైయిన్లు, కాలువల్లో మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్లే వరద నీరు దిగువకు వెళ్లే పరిస్థితి లేనందున భారీ వర్షాలు వచ్చినప్పుడు గ్రామాలన్నీ ముంపు గురౌతున్నాయని అన్నారు. బుధవారం వరద బాధితుల్ని పరామర్శించిన చింతమనేని 500 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పెదపాడు మండలంలో మొత్తం 726 కుటుంబాలకు నిత్యవసర సరుకులు బాధితులకు అందజేశారు. అనంతరం చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... వరద బాధితులను ఆదుకోవటానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, ఎలాంటి రాజకీయ పక్షపాతాలకు తావు లేకుండా, వరద ముంపుకు గురైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ప్రభాకర్ తెలిపారు. రామిలేరు వరద ముంపుకు గురైన పెదపాడు మండలం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన దాదాపు 726 కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తరపున నిత్యవసర సరుకులు అందించేలా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చర్యలు చేపట్టారు. "వరద సహాయ చర్యల్లో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ఎంతో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు తాము అండగా ఉన్నాం అనే భరోస కల్పించటం ఎంతో అభినందనీయం అని అన్నారు. వరద సహాయక చర్యల్లో భాగంగా పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో ముంపుకు గురైన దాదాపు 726 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, లీటర్ మంచి నూనె, కేజీ కంది పప్పు, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళా దుంపలు, కేజీ పంచదార చొప్పున తక్షణ సహాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా , ముంపుకు గురైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించటం జరుగుతుందని అన్నారు. రామిలేరు, తమ్మి లేరు, బుడమేరు సహా పలు డ్రెయిన్ల నుంచి వచ్చే వరద నీరు కొల్లేరు నీ చేరుకుంటుందని, గత 5 ఏళ్ళ వైసిపి పాలనలో డ్రెయిన్లు పూడిక తీయటం, మరమ్మత్తులు చేపట్టకపోవడం, తూములు బాగు చేయపోవటం వల్ల నేడు వరద నీరు బయటకు పోయే పరిస్థితి లేక ఎన్నో గ్రామాలు జలమయం అవుతున్నాయని, ఈ పాపం అంతా జగన్ ప్రభుత్వానిదే అని అన్నారు..కూటమి ప్రభుత్వం తరపున వరద నియంత్రణ చర్యలతో పాటు సహాయ చర్యలు సైతం ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.



విజయవాడ భవానీపురం, స్వాతి సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎంపీ కేశినేని శివనాథ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుతో కలిసి హెూంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. వరద తగ్గడంతో పారిశుధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న హెూంమంత్రి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితులకు ఆహారం, పాలు, మందులు పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని సింగ్ నగర్, వాంబే కాలనీ, పైపుల రోడ్ లోని వరద బాధితులకు ఆహారం పంపిణీ కార్యక్రమం జరిగింది. బాధితులకు భోజనం, పాలు, బిస్కెట్ పాకెట్స్, వాటర్ బాటిల్స్ సరఫరా చేశారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని వృద్ధుల వద్దకే ఎన్టీఆర్ ట్రస్ట్ వాలంటీర్స్ నేరుగా వెళ్లి పంపిణీ చేసి బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బ్రాహ్మణ సాధికారం సమితి రాష్ట్ర అధ్యక్షులు బుచ్చిరాంప్రసాద్, తెలుగుదేశం నాయకులు రామకృష్ణ(ఎన్టీఆర్ ట్రస్ట్), రావర్ల మురళి(ఎన్ఆర్ఐ టీడీపీ), పాటిబండ్ల అనిల్, ఎన్టీఆర్ ట్రస్ట్ వాలంటీర్లు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు శ్రమకు తోడ్పాటుగా స్వచ్ఛంద సంస్థలు

◆ అభినందించిన జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరానికి వరద విపత్తు వచ్చిన నాటి నుంచి నేటి వరకు కూడా రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని ప్రజలను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని, ఆయన శ్రమకు తోడ్పాటుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి వరద బాధితులకు ఆహారం అందిస్తున్నాయని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. బుధవారం బెంజిసర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్‌లో వరద బాధితులకు ఏ.పి హెూటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం ఆహారం తయారుచేసి ప్యాకింగ్ చేస్తున్న వివిధ సంఘాల వారిని, విద్యార్థులను, మహిళలను, యువతను జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ అనురాధ అభినందించారు. ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు నాయుడు నడుములోతు నీటిలో, గంటల తరబడి ట్రాక్టర్లు, ప్రొక్లైనర్లపై నిలబడి వరద ప్రాంతంలో పర్యటిస్తున్నారన్నారు. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ఎప్పటికప్పుడు వరద ప్రాంతాల్లో పర్యటించి, అధికారులను పరుగులు పెట్టించి వరద బాధితులకు అండగా ఉంటున్నారన్నారు. ఎవరికి ఏ కష్టం రాకూడదని, పిల్లలకు పాలు అందించాలని చంద్రబాబు పరితపిస్తున్నారన్నారు. ప్రజల కోసం చంద్రబాబు ఆ వయస్సులో పడుతున్న కష్టానికి తాము చేసేది. ఏపాటిదంటూ ఇక్కడ సేవలందిస్తున్నవారంతా చెబుతున్నారని, వారి మాటలు వింటుంటే చంద్రబాబే రాష్ట్రానికి ఒక వరంగా అందరూ భావిస్తున్నారన్నారు. వేలాది మందికి ఏ.పి హెూటల్స్ వారు వేడివేడిగా వెజిటబుల్ పలావ్ తయారుచేసి అందిస్తున్నారని, వారందరికి నగర ప్రజల తరపున తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



# ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాజకీయాలు మాట్లాడటం దారుణం

◆ టీడీపీ నేత బుద్ధా వెంకన్న ఆగ్రహం

◆ వరద బాధితులకు 1500 బియ్యం బ్యాగ్‌లు అందజేత

విజయవాడ (చైతన్యరథం): ప్రకృతి వైపరీత్యాల సమయంలో వైసీపీ నాయకుడు జగన్ రాజకీయాలు మాట్లాడటం దారుణమని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ వైఫల్యం చెందింది కాబట్టే ప్రజలు 11 సీట్లతో సరిపెట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు పూర్తి సమయం వరద ప్రాంతాల్లో ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నారని, విపత్తు సమయంలో ప్రజలకు సహాయం అందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి పని చేయాలని వెంకన్న కోరారు. బుధవారం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన బాధితులకు 1500 బ్యాగ్‌ల బియ్యం, ఆహారం ప్యాకెట్లు, మంచినీరు, పాలు అందించారు. విజయవాడ నగరం వరదలతో అతలాకుతలమవుతోందని, దీని నుంచి ప్రజలను రక్షించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. చివరి బాధితుడికి సైతం ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 40 వ డివిజన్ అధ్యక్షులు పులుగుపాటి చిన్న సుబ్బయ్య, కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కోఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ ( బాబి ) తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి ప్రభుత్వ ప్రోత్సాహం

◆ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

◆ పొలం పిలుస్తోంది రా పోస్టర్ ఆవిష్కరణ

జగ్గంపేట (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పొలం పిలుస్తోంది రా పోస్టర్‌ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. వారు ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. జ్యోతుల నెహ్రూతో కలిసి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, దాపర్తి సీతారామయ్య జనసేన నాయకులు ఉలిసి ఐరజ్, పాలిశెట్టి సతీష్, మరిసే రామకృష్ణ, మొగిలి గంగాధర్, సింగూలూరి రాందీపు, దొడ్డ శ్రీను, తాళ్లూరు రామిరెడ్డి,పీలా మహేష్, రాయి సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరికీ ఆహారం అందేలా చర్యలు:ఎంపీ కేశినాని శివనాథ్

◆ ఒకవైపు సమీక్షా సమావేశాలు,

మరోవైపు పారిశుద్ధ్య పనులపై ఆదేశాలు



విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులకు మూడు పూట్ల ఆహారం అందించేందుకు బుధవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ స్వయంగా రంగంలోకి దిగారు. బాధితులకు తరలించే ఆహార పంపిణీ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా వుండేందుకు బుధవారం తెల్లవారుజామునే ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చి దగ్గరుండి అన్ని పనులు పర్యవేక్షించారు. బాధితులకు ఉదయం సమయంలో అందించేందుకు అవసరమైన వాటర్ బాటిల్స్, పాలు, టిఫిన్స్ లారీల్లో ఎక్కించి వేగంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు అధికారులను పరుగులు పెట్టిస్తూ... ఎంపి కేశినేని శివనాథ్ కూడా పరుగులు పెట్టారు. మంత్రి కొల్లు రవీంద్ర, మంత్రి నారాయణతో కలిసి ఏ ప్రాంతానికి ఏ లారీల్లో ఏమి వెళ్తున్నాయో పరిశీలించారు. ఏమైనా లోటుపాట్లు కనిపిస్తే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించారు. ఎంపి కేశినేని శివనాథ్ రంగంలోకి దిగడంతో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పనులు వేగవంతం చేశారు. తెల్లవారు జాము నుంచి దాదాపు మూడునాలుగు గంటల పాటు స్టేడియంలో వుండి ఫుడ్ డెలివరీ పనులు పర్యవేక్షించారు. ఎంపి కేశినేని శివనాథ్ సమక్షంలో స్టేడియం నుంచి వరద బాధితులకు పది లక్షల వాటర్ బాటిల్స్, నాలుగన్నర లక్షల టిఫిన్స్, రెండు లక్షల లీటర్ల పాలు లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలించారు. విజయవాడలోని ముంపు ప్రాంతాలకు డివిజన్ల వారీగా పంపించారు. అలాగే మైలవరం నియోజకవర్గ పరిధిలోని జక్కంపూడి కాలనీలోని ముంపు బాధితులకు కూడా ఆహారం సరఫరా చేయుటం జరిగింది. అలాగే మధ్యాహ్నం, సాయంత్రం కూడా బాధితులకు ఆహార పంపిణీ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఎం.పి. కేశినేని శివనాథ్ ఆదేశించారు.

### పారిశుద్ధ్య పనులపై ఆదేశాలు

నగరంలో వరద తగ్గటంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఎంపి కేశినేని శివనాథ్ అప్రమత్తం చేశారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వుండేందుకు ముంపు ప్రాంతాల్లో 62 మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీల్లోకి కొట్టుకొచ్చిన బురదను తొలగించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. సింగ్‌నగర్ సమీపంలో వరద మిగిల్చిన బురదను తొలగించేందుకు పెద్ద ఎత్తున ఫైరింజన్లు, అధిక సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను విజయవాడకు తీసుకొచ్చేందుకు ఎంపీ ముందస్తుగానే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### నారా లోకేష్‌తో సమావేశం

బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లను పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం ఎన్టీఆర్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి నారా లోకేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



# రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లో గుంటూరు జిల్లా తెలుగుయువత

◆ ముంపు బాధితులకు నేరుగా

ఆహార ప్యాకెట్ల అందజేత

విజయవాడ (చైతన్యరథం): జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ ముంపు బాధితుల సహాయ కార్యక్రమంలో గుంటూరు నుండి జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో తరలిన వెళ్లిన యువత ముంపు ప్రాంతాల్లోని చిట్టచివరి ప్రాంతాలకు సైతం నిరంతర సహాయ కార్యక్రమాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిరంతర పర్యవేక్షణలో గుంటూరు జిల్లా తెలుగుయువత సభ్యులకు విజయవాడలోని 45,46,47 డివిజన్లలో మంత్రి కింజారపు అచ్చెంన్నాయుడుల సమన్వయంతో మూడు డివిజన్ల సహాయ కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా తమను నియమించారని 45లో ప్రత్తిపాటి పుల్లారావు, 46లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి, 47లో ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులుతో కలిసి సహాయక కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నామని పుర్తిగా ముంపు కంట్రోల్ లోకి వచ్చేదాకా ఇక్కడే ఉండి సహక కార్యక్రమంలో ప్రత్యక్షముగా పాల్గొంటామని తెలిపారు. గుంటూరు జిల్లా తెలుగుయువత ఆధ్వర్యంలో 3,000 ప్యాకెట్ల భోజనాలు, మంచినీరు అందించామని తెలిపారు.

# యుద్ధప్రాతిపదికన చెరువులకు మరమ్మతులు చేపట్టండి

◆ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ విజ్ఞప్తి



మైలవరం (చైతన్యరథం): ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న చెరువులకు తక్షణమే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల ఎన్డీయే నేతలు, రైతులు వెంటనే ఈ విషయంపై స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు ఏపీ జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడుతో మాట్లాడినట్లు వెల్లడించారు. చెరువులకు పడిన గండ్లు తాత్కాలికంగా పూడ్చకపోతే మళ్ళీ పొలాలు ముంపునకు గురవుతాయన్నారు. ఈ వరదంతా బుడమేరు ద్వారా విజయవాడ నగరంపై పడుతుందన్నారు. మళ్ళీ భవిష్యత్తులో సాగునీటి కొరత ఏర్పడుతుందన్నారు. ఇసుక బస్తాలు, గ్రావెల్ ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తక్షణమే గండ్లు పూడ్చాలని నాయకులకు, అధికారులకు, రైతులకు సూచించారు. దీనికి సంబంధించి మంత్రి గారు సీఎం గారితో మాట్లాడి తక్షణమే నిధులు కూడా మంజూరు చేస్తారన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు

నందిగామ (చైతన్యరథం): వరద బాధిత ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారన్నారు. బాధితులను పరామర్శిస్తూ వారికి సాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. వాతావరణ శాఖ తాజా కీలక ప్రకటన ప్రకారం. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. బుధవారం రాత్రి, నేడు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తంగిరాల సౌమ్య సూచించారు. గ్రామస్థాయి అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకులు సిద్ధం చేసుకుని పంపిణీ చేయాలన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు అప్రమత్తంగా ఉంటూ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే వృద్ధులు, గర్భిణులు, బాలింతలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆదేశించారు. అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని, వరద సహాయక చర్యలు, ఇతర సంఘటనల సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తంగిరాల సౌమ్య సూచించారు.



# వరద బాధితులను పట్టించుకోని జగన్

◆ ఫోటోల కోసం పులి వేషాలు

◆ సిగ్గు లేకుండా రోజా పిచ్చిప్రేలాపనలు

◆ టీడీపీ నాయకుల ధ్వజం

విజయవాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మొక్కుబడిగా వచ్చి వరద బాధితులను పట్టించుకోకుండా ఫోటోలకు ఫోజులివ్వడానికే పరిమితమయ్యారని తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. విజయవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ, విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రజల కోసం శ్రమిస్తుంటే వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా విమర్శలు చేయడం దారుణమన్నారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు ప్రతి ఒక్కరికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, స్వయంగా భోజనాలు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు , మందులు అందిస్తున్నారని అన్నారు. వరద బాధితులకు భరోసానిస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబును విమర్శించడం దురదృష్టకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వరద బాధితులకు ఏమి చేశారని వారు నిలదీశారు. వరదలలో కూడా బురద రాజకీయాలు చేయటం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క మాజీ మంత్రి రోజా చెన్నైలో కూర్చొని



ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రోజాకు దమ్ముంటే విజయవాడ వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడాలన్నారు. ఎక్కడో చెన్నైలో కూర్చొని విమర్శలు చేయడం తగదన్నారు. గుంటూరు కానీ, విజయవాడకు కానీ వచ్చి ప్రెస్ మీట్ పెట్టే దమ్ముందా అని వారు ప్రశ్నించారు. విజయవాడ, గుంటూరు జిల్లాలో ఉన్న వైసీపీ నాయకులు ఎవరు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం విడ్డూరమన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబు రాత్రి , పగలు కష్టపడి వరద బాధితులను ఆదుకుంటున్నారని అన్నారు. వరద బాధితులకు అండగా నిలవాల్సిందిపోయి నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. విలేకర్ల సమావేశంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, టీడీపీ మండల కార్యదర్శి మధుయాదవ్, రైతు కార్యదర్శి బాబు నాయుడు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకుందాం.. రండి

◆ ఎమ్మెల్యే నసీర్ పిలుపు

గుంటూరు (చైతన్యరథం): గత నాలుగు రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు విజయవాడలోని పలు ప్రాంతాలు జలమయమై ఇళ్లలో నీరు చేరి వంట వండుకునే పరిస్థితి లేని బాధితులకు తమ వంతు సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. బుధవారం మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో విజయవాడ వరద బాధితుల కోసం 14,500 లీటర్లు పాలు, పదివేల భోజన ప్యాకెట్లు, 14 వేల వాటర్ బాటిళు ,, 5000 బిస్కెట్ ప్యాకెట్లు, కొవ్వొత్తులు, దోమల అగర్బత్తులతో ఉన్న వాహనాలను ఎమ్మెల్యే నసీర్ పచ్చ జెండా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... విజయవాడ ప్రాంతంలో ఇంతటి దారుణమైన వరదలు వచ్చిన సందర్భాలు లేవని, వరద బాధితులను ఆదుకునేందుకు తన పిలుపుమేరకు ముందుకొచ్చిన ఫాన్సీ మార్చండి అసోసియేషన్ వారికి మరియు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన తమ వంతు సాయం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ అధ్యక్షులు సిటీ బస్ బాబు, కార్పొరేటర్ పోతురాజు సమత, కొనకళ్ళ సత్యం, జుజ్జూరి శేష ప్రభాకర్ రావు, రామకృష్ణ, నిరంజన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూత

- ◆2 వేల మందికి రగ్గులు, మంచినీటి బాటిళ్ల పంపిణీ
- ◆సమస్యలు అడిగి తెలుసుకున్న పెమ్మసాని రవిశంకర్



విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ చేయూతనిస్తోంది. ఇళ్లు నీట మునిగి పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న వారికి మేమున్నామనే భరోసా ఇస్తోంది. పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెమ్మసాని రవిశంకర్ స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్ కుమార్ తో కలిసి తాడికొండ నియోజకవర్గంలో రెండు వేల మందికి రగ్గులు బుధవారం పంపిణీ చేశారు. తొలుత వెంకటపాలెం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ పునరావాస కేంద్రానికి చేరుకున్న రవిశంకర్ అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. అక్కడ వంద మందికి రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం తాళ్లాయపాలెం ఎస్సీ కాలనీలోని పునరావాస కేంద్రంలో 400 మందికి, ఉద్దండరాయునిపాలెం బాప్టిస్టు చర్చిలోని పునరావాస కేంద్రంలో 450 మందికి, లింగాయపాలెంలో 400 మందికి, రాయపూడిలో 300 మందికి, హరిశ్చంద్రాపురంలో 300 మందికి రగ్గులు, మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు.

### అధైర్య పడొద్దు.. పిలుపు దూరంలో ఉంటాం

ఎన్నడూలేని విధంగా సెప్టెంబర్‌లో అధిక శాతం వర్షపాతం నమోదైందని, దీంతో వరద చుట్టుముట్టిందని పెమ్మసాని రవిశంకర్, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులతో రవిశంకర్ మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. 2-3 రోజుల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడతాయని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ చిన్న కష్టమొచ్చినా పిలుపు దూరంలో ఉంటామని, పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా చేయూతనిస్తామని భరోసా కల్పించారు.

### రూ.50 వేలు విరాళం

వరద బాధితుల సహాయార్థం పెద పరిమికి చెందిన టీడీపీ నేత కావూరి దాసు రూ.50 వేలు చెక్కు విరాళంగా అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు వరద బాధితుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని విరాళం అందజేసిన దాసుకు ఈ సందర్భంగా పెమ్మసాని రవిశంకర్ అభినందనలు తెలియజేశారు. బాధితులకు ప్రతి ఒక్కరూ చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల పార్టీ ప్రెసిడెంట్ తనెకుల వెంకట సుబ్బారావు, పార్టీ సీనియర్ నేతలు బెల్లంకొండ నరసింహారావు, బెజవాడ రమేష్ తో పాటు స్థానిక మండల, గ్రామ స్థాయి టీడీపీ నేతలు కూడా పాల్గొన్నారు.



# వరద బాధితులను ఆదుకోవడానికి దాతలు విరివిగా ముందుకు రావాలి

- ◆టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు

గుంటూరు (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకోవటానికి దాతలు విరివిగా ముందుకు రావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. శ్రీ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొత్తకోట ప్రసాద్, పార్థసారధి, తూర్పు కాపు సంఘం సహకారంతో విజయవాడ వరద బాధితుల సహాయార్థం సుమారు 2,500 భోజన, వాటర్ బాటిళ్ల వాహనాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. వరదలతో సర్వం కోల్పోయిన ప్రజల్ని ఆదుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారని, నాలుగు రోజులుగా వరదముంపులో చిక్కుకుని, సర్వం కోల్పోయిన వారికి సహాయ చర్యలు అందించేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. బుడమేరుకు గత 2 దశాబ్దాలలో ఎన్నడూలేనంత వరద రావటం వలన లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారన్నారు. వందల ఇళ్లు కూలిపోయి, ఇంట్లో సామానులు, నిత్యావసరాలు పనికిరాకుండా పోయాయన్నారు. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, దాసరి జ్యోతి, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది:కన్నా

- ◆వరద బాధితులకు నేరుగా భోజనం అందజేత

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడలోని 15వ డివిజన్ వరద బాధితులను సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. అనంతరం నిత్యాసర వస్తువులు పంపిణీపై ఆయన ఆరా తీశారు. ఎవరికి అందలేదని ఫిర్యాదులు రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని జలదిగ్బంధంలో చిక్కుకున్న ప్రజలకు ఆహార పదార్థాల కొరత లేకుండా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రాంతాల్లో ఇప్పటికీ ముంపులో ఉన్న బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లారు. వరద బాధితులకు అందుతున్న సాయాన్ని స్వయంగా అడిగితెలుసుకున్నారు. వారి ఆవేదన, బాధను విని ధైర్యం చెప్పారు. ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇప్పుడు కాస్త వరద తగ్గడంతో సాంత్వన చేకూరిందని ఆ ప్రాంత ప్రజలు చెప్పారు. దారి పొడవునా బాధితులతో మాట్లాడారు. 15వ డివిజన్ లోని ప్రతి గడపకు వెళ్లి అక్కడ బాధితులను కలిసి ప్రజలకు అందుతున్న వరద సాయంపై తెలుసుకున్నారు. 15వ డివిజన్‌లో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆహార పొట్లాలు, పాలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ప్రతి ఒక్క అధికారి పూర్తి అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చునన్నారు. వర్షాలు, వరదల కారణంగా తాగునీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల తీవ్రత దృష్ట్యా మరింత సమర్థవంతంగా పనిచేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం తమను ఆదుకుంటుంది అనే నమ్మకం వారికి కల్పించేలా అధికారుల, ప్రజా ప్రజాప్రతినిధుల స్పందన ఉండాలని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# పరామర్శలకు, రాజకీయ యాత్రలకు జగన్ తేడా తెలుసుకోవాలి

- ◆విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి

విజయవాడ (చైతన్యరథం): వైసీపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి పరామర్శ - రాజకీయ యాత్రలకు తేడా తెలుసుకుంటే మేలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హితవు పలికారు. ఏదో వచ్చామంటే వచ్చామన్నట్లుగా రెండుసార్లు విజయవాడ వరద బాధితుల వద్దకు వచ్చిన మాజీ సీఎం జగన్ రెడ్డి తీరు, మాటలు చూస్తే ప్రజలే ఛీ కొడుతున్నారన్నారు. సహాయ చర్యల్లో ప్రభుత్వం విఫలమైందన్న జగన్ వ్యాఖ్యలపై పుల్లారావు స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజులుగా విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి సహాయచర్యల ను పర్యవేక్షిస్తుంటే దానిని కూడా వక్రీకరించేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలు, జగన్ మానసిక స్థితిపైనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రెండో రోజు బుధవారం కూడా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. మంత్రి అచ్చెన్నాయుడు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్ లో విస్తృతంగా పర్యటించారు. సితార జంక్షన్,



జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల బాధితులకు ఆహారం, నీళ్లు అందేలా దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. వరద బాధితుల నుంచి అందుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.

# వరద బాధితులను ఆదుకోవడమే ప్రభుత్వ కర్తవ్యం

- ◆టీడీపీ నేత ఆళ్ళ వెంకటగోపాల కృష్ణారావు

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు సూచనలతో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, బాపులపాడు మాజీ జడ్.పి.టి.సి వేగిరెడ్డి పాపారావు, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్ ఇతర సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం బుధవారం బాపులపాడు మండలంలోని రంగయ్యఅప్పారావుపేటలో బుడమేరు వరదకు పూర్తిగా మునిగిన ఇళ్ళను, పంటపొలాలను పరిశీలించారు. నివాసితులకు, రైతులకు ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా గ్రామంలో మోకాళ్ళ లోతులో ఇప్పటికీ మునిగిపోయిన 15ఇళ్ళను, 36మంది కుటుంబ సభ్యులను స్వయంగా వెళ్ళి వారి బాగోగులను తెలుసుకొని ఇప్పటివరకు అందిన సహాయం గురించి తెలుసుకొని, అందవలసిన నిత్యావసర వస్తువులకు సంబందించి బాపులపాడు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. బాపులపాడు మండలంలోని రామన్నగూడెం, రంగయ్య అప్పారావుపేట, ఆరుగొలను, ఓగిరాల గ్రామపంచాయతీల పరిధిలో 200కుటుంబాలు వరదబారిన పడ్డాయని, 613మంది నిరాశ్రయులకు ఆహారం సహాయ క్యాంపుల ద్వారా అందించామన్నారు. 5,127 ఎకరాలలో వరి, 900ఎకరాలలో మినుము, పూర్తిగా దెబ్బతిందని, త్వరలోనే సంబంధిత అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముంపు బారినపడిన కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, పంచదార, నిత్యావసర వస్తువులను వెంటనే అందచేయుటం జరుగుతుందని తెలియజేశారు.

